# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 21, జూన్ 2026 | 16 పేజీలు






## రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే
# మోడీ సర్కార్ లక్ష్యం

### రైతులకు సబ్సిడి కోసం 12లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం..
### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: దేశంలో అన్ని రంగాలకంటే వ్యవసాయ రంగానికి ఎన్‌డిఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని రైతుల ఆర్థిక పరిపుష్టి కోసం వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా మోది ప్రభుత్వం 12సంవత్సరాలుగా అహర్నిశలు కృషి చేస్తున్నదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని ప్రకాషం కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కార్యక్రమానికి కేంద్ర మంత్రి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కిసాన్ సమ్మాన్ నిధి లబ్ధిదారుల్లో 92శాతం రైతులు ఆ సొమ్మును సద్వినియోగం చేసుకుంటున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఈ పథకం ద్వారా దేశంలో రైతుల ఆదాయం పెరగడంతో పాటు సమాజంలో వారు గౌరవంగా జీవిస్తున్నారన్నారు. ఎన్నికల్లో గ్యారెంటీలేని ఆచారణకు సాధ్యంకానీ పథకాలను అమలు చేస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక పథకాలను విస్మరించే ప్రభుత్వాలు ఉన్న ఈ రోజుల్లో అందుకు బిన్నంగా దేశవ్యాప్తంగా గత ఏడు ఏళ్లగా క్రమం తప్పకుండా పిఎం కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును రైతుల ఖాతాలలో జమచేస్తున్న ఘనత నరేంద్ర మోడి ప్రభుత్వానికే దక్కుతుందని బండి సంజయ్‌కుమార్ వెల్లడించారు. పరోక్షంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పథకాల అమలు విస్మరించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 23వ విడుత పిఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కార్యక్రమంలో నిధులను విడుదల చేసారు. ఈ నిధులు నేరుగా రైతుల ఖాతాలలో జమచేస్తూ, ప్రధాని నరేంద్రమోడి చేసిన ప్రసంగాన్ని కేంద్ర మంత్రి సంజయ్ వర్చువల్ ద్వారా తిలకించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం గ్యారంటీ లేని



# లారీలు రావు.. ధాన్యం దిగదు

కానీ సర్కారు పైసలు మాత్రం అకౌంట్లలో పడాల్సిందే! సిరిసిల్లలో రూ.91 లక్షల ధాన్యం కుంభకోణం!

నకిలీ ట్రక్ చిట్టీలతో సర్కారు బురిడీ.. ఆరుగురు నిందితుల అరెస్ట్!

రూ.14.16 లక్షల నగదు స్వాధీనం, రూ.46.21 లక్షల బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్!

అధికారుల పాత్రపైనే అనుమానాలు...

కంటి ముందే కాజేస్తుంటే కాపలాదారులు నిద్రపోతున్నారా.. లేక చేతులు కలిపారా?

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భారీ కుంభకోణం వెలుగుచూసింది. నకిలీ ట్రక్ చిట్టీలను సృష్టించి, సర్కారు ధాన్యాన్ని పక్కదారి పట్టించి ఏకంగా రూ. 91 లక్షల ప్రభుత్వ నిధులను కొల్లగొట్టారు కేటుగాళ్లు. ఈ భారీ మోసానికి పాల్పడిన ఆరుగురు నిందితులను సిరిసిల్ల టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు. శనివారం సిరిసిల్ల ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను మీడియాకు వివరించారు.

అసలేం జరిగింది? నిందితుల స్కెచ్ ఇదీ..

# డిజిటలైజేషన్ దిశగా వ్యవసాయ సేవలు

తెలంగాణ వ్యవసాయాభివృద్ధికి జగిత్యాల జిల్లా ఆదర్శం

జిల్లాలో 90, 898 యూరియా బస్తాల నిల్వ

జిల్లాలో 18,958 మంది రైతులు యాప్లో యూరియా బుకింగ్

58241 బస్తాల యూరియా బుకింగ్ రైతులు

41315 బస్తాల యూరియా కొనుగోలుడిజిటల్ సేవలు - పారదర్శక పాలన - రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మొబైల్ యాప్ లో యూరియా బుక్ చేసుకోవడంలో జిల్లా రైతుల ఆసక్తి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతాంగానికి డిజిటల్ సేవలు అందించడ మే లక్ష్యంగా ముందుకు సాగుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డా ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక వినూత్న





# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

రోడ్లపై వర్షపు నీరు నిల్వ కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి..

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

# రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే.. మోది సర్కార్ లక్ష్యం..

## మొదటి పేజీ తరువాయి..

పథకాలను అమలు చేస్తామని అనాడు హామీలు ఇచ్చి, నేడు మొఖం చాటేస్తున్నారని ఆయన అన్నారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధుల ద్వారా 2019

ఫిబ్రవరి నుండి నేటి వరకు రైతుల ఖాతాలల్లో 5లక్షల కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని ఒక్క విడుత సైతం ఎక్కడ ఆలస్యం చేయలేదన్నారు. దేశ వ్యాప్తంగా 9కోట్ల 44లక్షల రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారని కేంద్ర మంత్రి వెల్లడించారు. 23వ విడుత కింద 18వేల 880 కోట్ల నిధులు విడుదల అయ్యాయని నీతి అయోగ్ లెక్కల అధ్యాయనం ప్రకారంగా సకాలంలో ఈ సొమ్ము రైతులకు రిలీజ్ చేయడం జరిగిందని సంజయ్ కుమార్ అన్నారు. 92శాతం మంది రైతులు కిసాన్ సమ్మాన్ పైసల ద్వారా ఎరువులు, పురుగుల మందులు, నాణ్యమైన విత్తనాలు వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి ఖర్చు చేస్తున్నారని సంజయ్ వెల్లడించారు. 85శాతం మంది రైతులు తమ వ్యవసాయ ఆదాయం గతంలో కంటే గడిచిన ఏడు ఏళ్లలో మరింత ఘనంగా పెరిగిందని రైతులు వెల్లడించడం మోది ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు దర్పణమని బండి సంజయ్‌కుమార్ అన్నారు.

2014 సంవత్సరంతో పోలీస్తే.. వ్యవసాయ బడ్జెట్ ఏకంగా ఐదు రెట్లు పెంచారని 11లక్షల కోట్ల రూపాయలతో రైతుల సంక్షేమానికి ఒక లక్ష 40వేల 529 కోట్ల రూపాయలు కేటాయింపు చేయడం జరిగిందన్నారు. 25కోట్ల మంది రైతులకు వారి వ్యవసాయ భూములలో భూసార పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యేడు నుండి రైతుల ఋణ పరిమితిని 5లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. పిఎం ఫసల్ భీమా యోజన కింద భీమా కంపెనీల ద్వారా ఒక లక్ష 75వేల కోట్ల పరిహారాన్ని అందించడం జరిగిందన్నారు. ఏడు కోట్ల 70లక్షల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి 10లక్షల సాయిల్ హెల్త్‌కార్డులు రైతులకు అందించడం జరిగిందన్నారు. రైతాంగానికి యురియా, డిఎపి ఎరువులపై కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు సబ్సిడి భరిస్తుందన్నారు. రైతాంగం రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సేంద్రియ ఎరువుల వాడకంతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సమావేశంలో విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కెవికె ప్రధాన కార్యదర్శి పి విజయపాల్ రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎన్ వెంకటేశ్వర్‌రావు, భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి జగన్ మోహన్ రెడ్డి, విజయభారతి, చత్రునాయక్, జలజకుమారి, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ మహ్మద్ ముంతాజ్ అలీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందంలతో పాటు పలువురు బిజెపి సీనియర్ నాయకులు, వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారి పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి

శనివారం సాయంత్రం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కందుగుల గ్రామ చౌరస్తా వద్ద కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారి పనులను పరిశీలించారు. కేంద్ర మంత్రి రోడ్డు పనుల నాణ్యత ప్రమాణాల పరిశీలనకు వస్తున్నారన్న సమాచారంతో హుటాహుటిన ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ భరద్వాజ్, ఇతర ఉన్నతాధికారులు కందుగులకు తరలివచ్చారు. రోడ్డు నిర్మాణంలో నిబంధనల మేరకు కేంద్ర రహదారి విస్తరణ పనుల పురోగతిని ఆయన వివరించారు. కొత్తగట్టు, బొమ్మకల్, గట్టుదుద్దనపల్లి వంటి చోట్ల కొన్ని రహదారి పనులు పెండింగ్‌లో ఉన్నాయని మిగతా పనులు 90శాతం పూర్తయ్యాయని బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. మోది ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణంతో పాటు గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలోను రోడ్డు నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోడ్లు బాగుంటేనే రవాణ సౌకర్యాలు మెరుగు పడుతాయని దీనితో గ్రామాలు, పట్టణాలు, మండలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతియేట రహదారి నిర్మాణానికి మూడు లక్షల కోట్లను మోది ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఈ హైవే పనులు పూర్తయిన వెంటనే కరీంనగర్-జగిత్యాల రోడ్ల విస్తరణ పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లారీలు రావు.. ధాన్యం దిగదు..

## మొదటి పేజీ తరువాయి..

సిరిసిల్ల పరిధిలోని పెద్దూర్ అపారెల్ పార్క్ గోదాం మేనేజర్ ఉత్కం విజయ్ (ఎ 1), అతని సహచరుడు వాసాల గణేష్ (ఎ 5) ఈ వ్యవహారానికి ప్రధాన సూత్రధారులుగా మారారు. వీరు ఐకేపీ కేంద్రాల నుంచి ధాన్యం వచ్చినట్లు నకిలీ ట్రక్ షీట్లను సృష్టించారు.

రుద్రంగి ఐకేపీ కేంద్రం ఇన్‌చార్జ్ గడ్డం స్వామి (ఎ 3) రెండు లారీలకు నకిలీ ట్రక్ చీటీలు జారీ చేయగా, గోదాం మేనేజర్ విజయ్ వాటిని సివిల్ సప్లై వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి నిధులను డ్రా చేసుకొని పంచుకున్నారు.

డీఎంఓ కార్యాలయంలో మండల స్థాయి కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న కమ్మరి రాజశేఖర్ (ఎ 2), బద్దెనపల్లి పీఏసీఎస్ కేంద్రం ఇన్‌చార్జ్ గాజుల నవీన్ (ఎ 6)తో చేతులు కలిపి మరో లారీ ధాన్యానికి నకిలీ చీటీ సృష్టించారు. విజయ్ దీన్ని వెబ్‌సైట్‌లో పెట్టగా, రాజశేఖర్ ఆమోదం ముద్ర వేసి నిధులను కొల్లగొట్టారు.

వివిధ ఐకేపీ కేంద్రాల నుంచి అపారెల్ పార్క్ గోదాంకు రావాల్సిన 10 లారీల ధాన్యాన్ని అసలు గోదాంలో దించనే లేదు. కానీ, ఆన్‌లైన్‌లో మాత్రం దించినట్లు రికార్డులు సృష్టించారు. అనంతరం ఆ ధాన్యమంతటినీ వేములవాడకు చెందిన చెపూరి మధుకర్ (ఎ 4)కు అప్పగించగా, అతను సిద్ధిపేటకు చెందిన కమిషన్ ఏజెంట్ చిటుకుల శ్రీకాంత్ (ఎ 7) ద్వారా వివిధ రైస్ మిల్లులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు.

రంగంలోకి దిగిన సివిల్ సప్లై.. పోలీసుల వే!

ఈ భారీ అక్రమాలను గుర్తించిన జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఎస్. నరసింహ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వివిధ సెక్షన్ ల కింద కేసు నమోదు చేశారు. డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి లోతుగా దర్యాప్తు చేయగా, రూ.91 లక్షల నిధులు దారిమళ్లినట్లు తేలింది. శనివారం నిందితులు ఎ 1 ఉత్కం విజయ్, ఎ 2 కమ్మరి రాజశేఖర్, ఎ 4 చెపూరి మధుకర్, ఎ 5 వాసాల గణేష్, ఎ 6 గాజుల నవీన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి మొబైల్ ఫోన్లు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఉత్కం విజయ్ (ఎ 1) వద్ద రూ.2,85,400 నగదు స్వాధీనం, బ్యాంక్ ఖాతాలో రూ.37,65,358 ఫ్రీజ్.

వాసాల గణేష్ (ఎ 5) వద్ద రూ.9,81,400 నగదు స్వాధీనం. ఇతని ఖాతాలో రూ.4,68,555, భార్య సునీత ఖాతాలో రూ.8,67,711 ఫ్రీజ్

కమ్మరి రాజశేఖర్ (ఎ2) వద్ద రూ.1,50,000 నగదు స్వాధీనం చేసుకున్నారు.

### పెద్దల హస్తంపై అనుమానాలు!

లారీల కొద్దీ ధాన్యం మాయమవుతున్నా, ఆన్‌లైన్‌లో నకిలీ ట్రక్ చీటీలు అప్‌లోడ్ అవుతున్నా జిల్లా డీఎం డీఎస్ఓ కార్యాలయ అధికారులకు ముందే సమాచారం లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇంత పెద్ద కుంభకోణం ఉన్నతాధికారుల అండదండలు లేకుండా సాధ్యం కాదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలోని కొందరు పెద్దల మద్దతుతోనే ఈ ధాన్యం తరలింపు జరిగి ఉంటుందని స్థానికంగా తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

అమలు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సమావేశానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు హాజరయ్యారు. రోడ్డు భద్రతా కమిటీ చైర్‌పర్సన్‌గా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్‌స్పాట్లను గుర్తించి, అక్కడ స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో వరద నీరు నిలిచే రహదారులపై ప్రత్యేక దృష్టి సారించి, నీటి పారుదల వ్యవస్థలను మెరుగుపరచాలని పేర్కొన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేసి, దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రమాదకర మలుపులు, కల్వర్టులు, వంతెనల వద్ద ప్రతిబింబించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, కల్వర్టులకు పసుపు రంగు వేయించి హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు. కరీంనగర్ నగరంలోని ప్రధాన రహదారులపై వీధి దీపాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వెలుతురు లేని ప్రాంతాల్లో అదనపు లైటింగ్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వర్షపు నీరు రోడ్లపై నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరచడంతో పాటు ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరింత బలోపేతం చేయాలని చెప్పారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, మానవ తప్పిదాలు, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీటుబెల్ట్ వినియోగించకపోవడం వంటి కారణాల వల్లే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో వర్షపు నీరు నిలిచే 16 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

# డిజిటలైజేషన్ దిశగా వ్యవసాయ సేవలు

## మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమాలను అమలు చేస్తోంది. రైతుభరోసా , రైతుబీమా, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి కార్యక్రమాలతో పాటు ఇటీవల వ్యవసాయ సేవలను డిజిటలైజేషన్ దిశగా తీసుకెళ్తోంది. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే వ్యవసాయాభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణలోని వ్యవసాయ జిల్లాల్లో జగిత్యాల ఒకటి. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో విస్తరించిన ఈ జిల్లా ప్రధానంగా వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పసుపు, మామిడి మరియు కంది వంటి పంటల సాగుకు ప్రసిద్ధి చెందింది. జిల్లాలోని రైతులు ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం నిరంతరం చర్యలు చేపడుతోంది. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో గత రబీ లో యూరియా కోసం రైతుల అవస్టలు గుర్తించి, రాస్టం లో మొట్ట మొదటి సారిగా కలెక్టర్ ఆదేశం సారం కీళ్ల వ్యాసాయ షాక్ ద్వారా యూరియా సరఫరాని క్రమ బద్ధికరించడానికి డీలర్ ల వద్దనే ఒక అప్ప ఉపయోగించి యూరియా సరఫరా చేయడం జరిగినది, తర్వాత తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ ఫోన్ నుంచే యూరియా ఎరువులను బుక్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం జగిత్యాల జిల్లాలో విజయవంతంగా అమలవుతోంది. రైతులకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి రైతులకు పూర్తి అవగాహనా కల్పించారు. గతంలో ఎరువుల కోసం రైతులు విక్రయ కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. కొన్నిసార్లు ఎరువుల కొరత ఉందనే అపోహలతో పెద్ద ఎత్తున రద్దీ ఏర్పడేది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇప్పుడు యూరియా బుకింగ్ యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకునే అవకాశం ఉండటంతో రైతులకు ఎంతో సౌలభ్యం కలిగింది. జిల్లాలో ఇప్పటివరకు 18,958 మంది రైతులు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను వినియోగించారు. వీరు మొత్తం 58,241 యూరియా బస్తాలను బుక్ చేసుకున్నారు. అందులో 41,315 యూరియా బస్తాలను విజయవంతంగా కొనుగోలు చేశారు. ఈ గణాంకాలు యాప్‌పై రైతులకు ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. యాప్ ద్వారా బుకింగ్ చేసిన రైతులకు కేటాయించిన విక్రయ కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఎరువులు అందుబాటులో ఉంచుతున్నారు. దీంతో రైతులు అనవసరంగా తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ప్రత్యేక విధానం పూర్తిగా పారదర్శకంగా ఉండటం విశేషం. రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా అమలు చేస్తోంది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా రైతులకు అవగాహన కల్పిస్తూ యాప్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు. డిజిటల్ సేవలపై రైతుల్లో చైతన్యం పెంచుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం 90,898 యూరియా బస్తాల నిల్వలు అందుబాటులో ఉన్నాయి. రైతుల అవసరాలకు అనుగుణంగా నిరంతర సరఫరా కొనసాగుతోంది. ఎరువుల కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన అవసరం లేదని రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా వరి సాగు ఎక్కువగా ఉండే జగిత్యాల జిల్లాలో యూరియా అవసరం అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తుగా నిల్వలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోంది. జిల్లా వ్యవసాయ శాఖ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు పంటల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది. పంటలలో వచ్చే తెగుళ్ల నివారణకు తగిన సూచనలు అందిస్తోంది. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. వ్యవసాయరంగంలో సాంకేతికత వినియోగం వల్ల రైతులకు సమయం ఆదా కావడంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతున్నాయి. మొబైల్ యాప్ ద్వారా ప్రభుత్వ సేవలు నేరుగా రైతుల చేతుల్లోకి చేరుతున్నాయి. ఇదే డిజిటల్ తెలంగాణ లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. జగిత్యాల జిల్లా రైతులు కూడా ఈ మార్పును స్వాగతిస్తున్నారు. మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా యూరియా బుక్ చేసుకోవడం, ఎప్పుడు ఎక్కడ యూరియా లభిస్తుందో తెలుసుకోవడం, విక్రయ కేంద్రాల్లో రద్దీ తగ్గడం వంటి ప్రయోజనాలు పొందుతున్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం చేయకుండా వ్యవసాయ వ్యవస్థను ఆధునీకరించే దిశగా అడుగులు వేస్తోంది. రైతుల అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రత్యేక సేవలను అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ వ్యవసాయ విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయి. రైతుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొస్తున్నాయి. వ్యవసాయరంగాన్ని లాభసాటిగా మార్చే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి. జిల్లాలోని రైతులు ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరిగిందని, యాప్ ద్వారా ఎరువులు పొందడం సులభమైందని చెబుతున్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి జగిత్యాల జిల్లా ఒక విజయవంతమైన ఆదర్శంగా నిలుస్తోంది. రైతు పక్షపాత పాలన, సమర్థవంతమైన పరిపాలన, ఆధునిక సాంకేతికత సమన్వయంతో అభివృద్ధి సాధ్యమని జగిత్యాల జిల్లా నిరూపిస్తోంది. రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి కొత్త దిశను చూపిస్తున్నాయి. అందులో భాగంగా జగిత్యాల జిల్లా సాధిస్తున్న పురోగతి రాష్టానికి గర్వకారణంగా నిలుస్తోంది... వ్యవసాయంలో సాంకేతికత - రైతుకు భరోసా అనే నినాదానికి అనుగుణంగా జిల్లా ముందుకు సాగుతోంది. భవిష్యత్తులో మరిన్ని డిజిటల్ సేవలు అందుబాటులోకి రావడంతో రైతులకు మరింత ప్రయోజనం చేకూరనుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, వ్యవసాయ శాఖ సమన్వయంతో జగిత్యాల జిల్లా వ్యవసాయ రంగంలో సాధిస్తున్న ఈ పురోగతి రాష్ట్ర అభివృద్ధి లో ప్రత్యేకంగా నిలుస్తుంది.

# చలిగల్ శివారులో గంజాయి కలకలం

### పోలీసుల ఆకస్మిక దాడిలో యువకుడు అరెస్ట్!

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చలిగల్ గ్రామ శివారులో శనివారం పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో గంజాయి రవాణా చేస్తున్న ఓ యువకుడు పట్టుబడ్డాడు. జగిత్యాల రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో కలిసి చలిగల్ గ్రామ పరిసరాల్లో నిఘా పెట్టారు. ఈ క్రమంలో అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక యువకుడిని అదుపులోకి తీసుకుని విచారించగా విచారణలో అతను రాయికల్ మండలం, ఉప్పుమడుగు గ్రామానికి చెందిన దగ్గు రాజేష్ గా గుర్తించారు. పంచుల సమక్షంలో అతనిని సోదా చేయగా, అతని వద్ద నుండి సుమారు 120 గ్రాముల గంజాయితో పాటు ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని విచారించగా, తనకు గత కొంతకాలంగా గంజాయి సేవించే అలవాటు ఉందని, తన స్నేహితుడు ఇచ్చిన నమ్మకంతో, డబ్బులతో మహారాష్ట్రలోని నాందేడ్‌కు వెళ్లి అక్కడ గంజాయి కొనుగోలు చేసి తీసుకువచ్చినట్లు అంగీకరించాడు. సదరు గంజాయిని చలిగల్ గ్రామంలోని తన స్నేహితునికి అందజేసేందుకు ఎదురు చూస్తున్న సమయంలో పోలీసులకు దొరికిపోయినట్లు వెల్లడించాడు. ఈ మేరకు నిందితుడిపై జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.




ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమాసాగర్ మాట్లాడుతూ యువత క్షణికానందానికి లోనై గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ముఖ్యంగా తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలు తమ పిల్లల ప్రవర్తన, వారి రోజువారీ కార్యకలాపాలు, స్నేహ సంబంధాలపై నిరంతరం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమాజానికి పట్టిన ఈ పీడను వదిలించేందుకు ప్రజలు కూడా సహకరించాలని, ఎక్కడైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జాబితాపూర్‌లో దొంగల స్వైరవిహారం

### భయం గుప్పిట్లో న్యూ ఎస్సీ కాలనీ!

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో గత కొంతకాలంగా చోటుచేసుకుంటున్న వరుస దొంగతనాల ఘటనలు స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామంలోని న్యూ ఎస్సీ కాలనీని లక్ష్యంగా చేసుకుని దుండగులు వరుస చోరీలకు తెగబడుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. తెల్లవారుజామున న్యూ ఎస్సీ కాలనీకి చెందిన నక్క గంగు నివాసంలో గుర్తుతెలియని దుండగులు చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. ఈ వరుస విపత్తులతో హడలెత్తిపోతున్న



గ్రామస్థులు రాత్రివేళల్లో కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. అత్యవసర పనులపై ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లాలన్నా జంకుతున్న పరిస్థితి నెలకొంది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లోనే కాకుండా, కాలనీల అంతర్గత వీధుల్లోనూ దొంగలు స్వైరవిహారం చేస్తుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో కాలనీలలో సీసీ కెమెరాల నిఘాను ఏర్పాటు చేయడంతో పాటు, రాత్రి వేళల్లో పోలీసుల పెట్రోలింగ్‌ను మరింత కట్టుదిట్టం చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, నిందితులను త్వరితగతిన పట్టుకుని కఠినంగా శిక్షించాలని, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన జంగిలి పెద్దోళ్ల చిన్న నర్సయ్య 43 ఉరివేసుకుని మృతి చెందిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం, నర్సయ్య గత కొంతకాలంగా మద్యానికి బానిసై ప్రతిరోజూ మద్యం సేవించి ఇంటికి వస్తుండేవాడు. ఈ విషయమై అతనికి భార్య జంగిలి కవితతో గొడవలు జరుగుతుండేవి. వీరికి నితిషా (17) నందిగా (15) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారికి ఇంకా వివాహాలు కాలేదని, కుటుంబ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మద్యం మానుకోవాలని కవిత మందలించేదని తెలిసింది. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో నర్సయ్య ఇంట్లోని దూలానికి నైలాన్ తాడుతో ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం. మృతుడి మరణంపై ఎవరిపైనా ఎలాంటి అనుమానాలు లేవని, మృతుడి అన్న కుమారుడు జంగిలి నితీశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

## ఇద్దరు దొంగల అరెస్ట్



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీ నగర్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితులు ఎండి సల్మాన్, ఇమ్రాన్‌లు ఆటోలో చర్ల బూతుకూరు గ్రామంలో గత నెలలో మరో వ్యక్తితో కలిసి చోరీకి పాల్పడి సబ్ స్టేషన్‌లో ఉన్న అల్యూ మిని యం విద్యుత్తు తీగలను దొం గిలించి విక్రయించి సొమ్ము చేసు కున్నారు. గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించడంతో చోరీకి వినియోగించిన ఆటోలు స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## మంథని ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తా

### రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం ఉంటే రాష్ట్ర అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్షి ్మ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల అండగా రాష్ట్ర ప్రజలకు తోడుగా నిలిచిందన్నారు. ప్రజలు తమ కుటుంబానికి అండగా నిలబడితే



తాము మంథని నియోజకవర్గం తో పాటు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని అన్నారు. సందర్భంగా మంథని డివిజన్లోని మంథని, ముత్తారం, కమాన్పూర్, రామగిరి, పాలకుర్తి మండలాల్లోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, నాయకులు ఐలి ప్రసాద్ శశిభూషణ్ కాచే పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో స్పెషలిస్ట్ సేవలు ప్రారంభం

### పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం

### ఓల్డ్ ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో తెలంగాణ ప్రభుత్వ అనుమతితో స్పెషలిస్ట్ వైద్య సేవలు అందుబాటులోకి



వచ్చాయని ఓల్డ్ ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ టి. విజయ్ రెడ్డి తెలిపారు. డాక్టర్ విజయ్ రెడ్డి శనివారం విలేకర్లతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజ్, ఆసుపత్రి మంజూరు వచ్చిన తర్వాత ట్రామా, క్రిటికల్ కేర్, మాత శిశు ఆసుపత్రి, జనరల్ సర్జరీ ఇంప్రూవ్ అయ్యాయని తెలిపారు. డాక్టర్ విజయ్ రెడ్డి శనివారం విలేకర్లతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజ్, ఆసుపత్రి మంజూరు వచ్చిన తర్వాత ట్రామా, క్రిటికల్ కేర్, మాత శిశు ఆసుపత్రి, జనరల్ సర్జరీ ఇంప్రూవ్ అయ్యాయని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ట్రాక్టర్ నుంచి పడి వ్యక్తి మృతి

**ఎండపల్లి ప్రభాతవార్త**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ఎండపల్లి గ్రామానికి చెందిన తోట్ల మధుకర్ (26) శుక్రవారం రోజున రాత్రి 9.30 గంటలకు, అదే గ్రామానికి చెందిన వర్దవెల్లి కొమురయ్య, తండ్రి చంద్రయ్య, ట్రాక్టర్ లో పెంట నింపుకొని, పొలానికి వెళ్తుండగా, వెళ్ళే సమయంలో ట్రాక్టర్ నొగలు మీద మధుకర్ నిల్చొని ఉండగా, కొమురయ్య ట్రాక్టర్ ని అతివేగంగా, అజాగ్రతగా నడుపడం వల్ల, అదుపు తప్పి మధుకర్ కింద పడగా, గాయాలు కవ గడంతో, చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి, జగిత్యాల కు తరలించగా, డాక్టర్ పరీక్షించి చనిపోయినట్లు చెప్పినారు, అని, అతని తండ్రి అయిన తోట్ల లచ్చన్న, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టనైనది. దర్యాప్తు లో భాగంగా మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించనైనది.

## వ్యవసాయ బావి వద్ద స్టార్టర్, మోటార్ చోరీ

### ఆందోళన చెందుతున్న రైతులు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో వ్యవసాయ బావుల వద్ద చోరీలు రైతులను కలవరపెడుతున్నాయి. మోటార్లు, స్టార్టర్లు, ఆటోమేటిక్ పరికరాలను దొంగలు ఎత్తుకెళ్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రానికి చెందిన నల్ల చంద్రశేఖర్ రెడ్డి వ్యవసాయ పనులు పునఃప్రారంభం చేసే క్రమంలో శనివారం మండల కేంద్రంలోని రాపల్లి రోడ్డులో గల తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా మోటార్ పంపుకు ఇరువైపులా వైర్లు కట్ చేసి ఉండటం గమనించాడు. అనంతరం బావిలో పరిశీలించగా మోటార్‌ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. చోరీకి గురైన మోటార్ విలువ సుమారు రూ.35 వేల వరకు ఉంటుందని తెలిపారు. అలాగే మండల కేంద్రానికి చెందిన ముస్కు శ్రీపాల్ రెడ్డి వ్యవసాయ పొలం వద్ద పది రోజుల క్రితం స్టార్టర్‌తో పాటు ఆటోమేటిక్ పరికరాన్ని దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. ఈ ఘటనలపై బాధితులు శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా మండల కేంద్రం తో పాటు మండలంలోని చెందోలి, దట్నూర్, వెంగళాపూర్, లోత్తునూర్, వెనుగుమట్ల, లక్ష్మీపూర్ గ్రామాల్లో గత రెండేళ్లుగా వేసవి కాలంలో ఇలాంటి చోరీలు జరిగి కాపర్ వైర్లు, మోటార్లు ఎత్తుకెళ్లిన సంఘటనలు ఉన్నాయి పొలం పనులు ముగిసిన తర్వాత రైతులు పొలాలవైపు వెళ్లకపోవడాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు కాపర్ వైర్లు, స్టార్టర్లు, మోటార్లు ఎత్తుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ బావుల వద్ద జరుగుతున్న చోరీలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## చికిత్స పొందుతూ మృతి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :**



కరీంనగర్ మండలం చామనపల్లి శివారులో ఈ నెల 14న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. రూరల్ పోలీసుల కథనం మేరకు చామనపల్లి గ్రామానికి చెందిన విలాసాగరం కరుణాకర్ (37) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈనెల 14న ఇంటి నిర్మాణ పనులను కోసం ముగ్ధంపూర్ నుండి కూలీలను తీసుకువచ్చిన కరుణాకర్ తిరిగి దింపి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన కరుణాకర్ ని స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుని భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన నాయబ్ తహసిల్దార్ భూమయ్య

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



నాయబ్ తహసీల్దార్‌గా పదోన్నతి పొందిన భూమయ్య జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# రాజీ మార్గమే రాజమార్గం

**తండ్రి ,కొడుకు మధ్య కుదిరిన సయోధ్య**
**ఆరేళ్లుగా సాగుతున్న భూమి వివాదం**
**..న్యాయవాదుల చొరవతో లోక్ అదాలత్లో పరిష్కారం**

**కోరుట్ల, ప్రభాతవార్త :**

ఆరేళ్లుగా తండ్రి కొడుకుల మధ్య న్యాయస్థానంలో కొనసాగుతున్న భూ వివాదం ఎట్టకేలకు లోక్ అదాలత్ వేదికగా సమసిపోయింది. తల్లిదండ్రుల పోషణ భారం, వైద్యఖర్చులు, బాగోగులకు చూసుకోవడమే కాకుండా తోడ బుట్టిన సోదరికి తండ్రి నుంచి పొందిన స్థిరాస్తి నుంచి 4 గుంటల స్థలం రిజిస్ట్రేషన్ చేసుటకు, రూ.6.50 లక్షలు ఇచ్చేందుకు అంగీకరించడంతో తండ్రి కొడుకుల నడుమ నెలకొన్న ఆరేళ్ల పంచాయతీకి తెరపడింది. రాజీ మార్గంలో తండ్రి, కొడుకుల నడుమ సయోధ్య కుదర్చడంలో న్యాయవాదులు తీసుకున్న చొరవ పట్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మనెగూడం పట్టణానికి చెందిన ఆర్మూర్ మానాల భీమయ్యకు కొడుకు ఆర్మూర్ భీమయ్య, కూతురు లత ఉన్నారు. తండ్రి మానాల భీమయ్య తన పేరిట ఉన్న 3 ఎకరాల 30 గుంటల భూమిని గత కొన్ని సంవత్సరాల క్రితం కొడుకు భీమయ్యకు సేల్డీడ్ రిజిస్ట్రేషన్ చేశారు. కాగా ఆ సమయంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం తల్లిదండ్రుల పోషణలో భాగంగా నెలవారీ పోషణ భత్యం, వైద్యఖర్చులు కొడుకు పెట్టుకోవాలని, కానీ కొంత కాలం తర్వాత ఆ ఒప్పందం ఉల్లంఘించడటంతో తండ్రి మానాల భీమయ్య ఆ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి తన పేరిట మార్పిడి కోసం కోర్టును ఆశ్రయించాడు. దాదాపు ఆరు సంవత్సరాలుగా (ఓ.ఎస్ నెం. 112/2020) కేసు కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నడుస్తుండగా, ఈ నెల 20న లోక్ అదాలత్ ఉన్న నేపథ్యంలో ఇటీవల జూనియర్ సివిల్ జడ్జి కే పావని బార్ అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రాజీమార్గంలో కేసుల పరిష్కారంలో న్యాయవాదులు తమవంతు కృషి చేయాలని సూచించారు. ఈ క్రమంలో వాది అయిన మానాల భీమయ్య తరఫున న్యాయవాది భీమనాతి రఘు, ప్రతివాది అయిన ఆర్మూర్ భీమయ్య తరఫున న్యాయవాది బోయిని సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకుని తండ్రి, కొడుకుల మధ్య చర్చలు జరిపి వివాదాన్ని కొలిక్కి తెచ్చారు. తల్లి దండ్రుల పోషణ కోసం నెలకు 8 వేలు భత్యం ఇవ్వడంతో పాటు ఆలనా, పాలన చూసుకోవాలని, వైద్యానికి సంబంధించి ఖర్చులు చెల్లించాలని, తోడబుట్టిన సోదరి లతకు రూ.




6.50 లక్షలు, తండ్రి నుంచి పొందిన భూమి నుంచి 4 గుంటల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయాలి. ఈ నిబంధనలకు వాది, ప్రతివాదులు అంగీకరించి రాజీపడ్డారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ సందర్భంగా న్యాయమూర్తి సమక్షంలో ప్రతివాది భీమయ్య తన సోదరికి రూ.5,50 లక్షలు చెక్కు రూపంలో, రూ. లక్ష నగదు రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కే పావని మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని, సమస్యను శాంతి యుతంగా శాశ్వత పరిష్కారం చేసుకోవాలని సూచించారు. తండ్రి, కొడుకుల నడమ నెలకొన్ని వివాదాన్ని రాజీమార్గంలో పరిష్కరించేందుకు కృషి చేసిన న్యాయవాదులను పలువురు అభినందించారు. లోక్ అదాలత్కు వచ్చిన కక్షిదారులకు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ తాగునీటి వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోట ఆంజనేయులు, ఏజీపీ రాజేశ్ ఖన్నా, ఉమా రమేష్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.




## కోరుట్లలో భారీ ఈత వనం దగ్ధం



**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :**

పట్టణ శివారు లోని డి40 కెనాల్ ఏరియాలో కదా కంచి సేను ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో పెద్ద మొత్తంలో ఈత చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. గీత కార్మికుల వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు వరికోయ్యలకు మంట పెట్టడంతో కంచి సేను ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. విషయం తెలిసిన గౌడ కుల సంఘ నాయకులు సంఘటన స్థలానికి చేరుకోగా పెద్ద మొత్తంలో మంటలు చెలరేగుతూ చెట్లు ఖాళీ బూడిదయ్యాయి. సుమారు మూడు ఎకరాలలో దాదాపు గా 2000 చెట్లు కాలిపోవడంతో గౌడ కుల సభ్యులకు తీవ్రంగా నష్టపోయారు. గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు తోడేటి విజయ్ గౌడ్, క్యాషియర్ లవ కుమార్, పెద్దమనుషులు శేఖర్, సురేష్, సత్యం, ప్రభాకర్, రవి, శంకర్, అశోక్ , శంకర్, గీత కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌కు ఘన సన్మానం

**భీమారం, ప్రభాతవార్త:**

మండలంలోని మన్నెగూడెం గ్రామ ప్రజలకు, ఖాతాదారులకు అంకితభావంతో సేవలు అందించిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గారు ప్రమోషన్‌పై బదిలి పై వెళ్తున్న సందర్భంగా అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ ఆర్ట్స్ మన్నెగూడెం సహకారంతో బ్యాంక్ మేనేజర్ చిరు జ్ఞాపికను అందజేసి, శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. గ్రామ అభివృద్ధి, బ్యాంకింగ్ సేవల విస్తరణలో మేనేజర్ పాత్ర విశేషమని పలువురు ప్రశంసించారు. అలయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ మేనేజర్ తన విధుల్లో నిబద్ధత, నిజాయితీతో పనిచేసి ప్రజల మన్ననలు పొందారని, ఉన్నత పదవిలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ సిబ్బంది, అలయన్స్ క్లబ్ మన్నెగూడెం అధ్యక్షుడు కోయల్కార్ అంకూష్, కార్యదర్శి కళాస్త్రం నరేష్, సభ్యులు గౌరి భూమయ్య, తేలు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల డిపో నుండి పుణ్యక్షేత్రాల సందర్శనకు అద్దెకు బస్సులు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**




కోరుట్ల డిపో నుండి పెళ్లిళ్లకు, విహారయాత్రలకు సరసమైన ధరలకే అద్దెకు బస్సులు, ప్రయాణికుల కోరిక మేరకు పుణ్యక్షేత్రాల సందర్శనకు కూడా బస్సులు ఇవ్వబడుననిడిపో మేనేజర్ మనోహర్ అన్నారు. శుక్రవారం కోరుట్ల డిపో నుండి రాజధాని ఏసీ బస్సు శక్తిపీ ఠాలైన కొల్లాపూర్, తుల్జాపూర్, పం డరీ పూర్,ల పుణ్యక్షేత్రాలు సందర్శ నకు బయలుదేరి తిరిగి ఆదివారం వచ్చునన్నారు. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదం డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు.

## పీరీల నిర్వహణ కమిటీ పై సమావేశం



**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాలలో రాబోయే (మొహరం )పీర్ల పండుగ సందర్భంగా శనివారం సీఐ కె లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఎం. చిరంజీవి ల సమక్షంలో పీరీల నిర్వహణ కమిటీ మెంబర్స్ తో సమావేశం జరిగింది. మొహరం పండుగ నీ అందరూ కూడా ఈనెల 27వ తారీకు శనివారం రోజు జరుపుకోవాలని, హిందూ ముస్లిం అందరూ కలిసి ఎలాంటి సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో మొహరం పండుగ నిర్వహించుకోవాలన్నారు. కొన్ని గ్రామాల్లో, ఏరియాలో కొంతమంది తెలియక శుక్రవారం అనగా 26వ తారీకు పీర్ల పండుగ జరుపుకుంటారని తెలిసిందని, వారందరినీ పిలిపించి వారికి అందరూ కూడా 27వ తారీకు శనివారం రోజు మాత్రమే పిరిల పండగ జరుపుకోవాలని సూచించారు.

## ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**చొప్పదండి,ప్రభాతవార్త:**

చొప్పదండి శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం సతీమణి కీ. శే. మేడిపల్లి రూపాదేవి రెండవ వర్ధంతి సందర్భంగా కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు



ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మల్లన్నపల్లె గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, అరటి పండ్లు తొమ్మిదో వార్డ్ సభ్యులు గొల్లే సంపత్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జాడి రాజు, తాళ్లపల్లి మహేష్, బండారి విగ్నేష్, బండారి తరుణ్, జాడి బాపయ్య పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలో శుక్రవారం రాత్రి అల్లమయ్యగుట్ట సమీపంలో కొంతమంది పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ, వారి సిబ్బంది స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 20వేల 500, ఏడు సెల్ ఫోన్లు, ఏడు బైకులను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై చిరంజీవి వివరించారు.



## కొండాపూర్‌లో తపస్ సభ్యత్వ నమోదు



**మేడిపల్లి, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ అభియాన్ దివాస్ కార్యక్రమాన్ని కొండాపూర్ పాఠశాలల్లో తపస్ మేడిపల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర అకాడమిక్ కోకన్వీనర్ మల్హాల్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల కోసం విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందిస్తూ అదేవిధంగా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం వెంటనే పిఆర్సిని అమలు చేయాలని, సిపిఎస్ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకతి లింగారెడ్డి, జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజేందర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మునీందర్, న్యాలం వెంకటేష్, వేణుగోపాల్, మహిళా కార్యదర్శి రోజా రాణి, కార్యదర్శి నరేంద్ర పాల్గొన్నారు...

# ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి తెలపాలి

**2కె రన్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరిత, అదనపు కలెక్టర్ డేవిడ్**

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, ప్రభాతవార్త :**

జిల్లాలో ఈ నెల 25 నుండి జులై 24 వరకు నిర్వహించనున్న ఖిప్రత్యేక ఓటరు సమగ్ర సవరణఖి కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ తెలిసేలా విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ భవన సముదాయం నుండి వివేకానంద చౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా నిర్వహించిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 678 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఈ ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ప్రతి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడంతో పాటు మార్పులు చేర్పులను సక్రమంగా చేపట్టాలని సూచించారు. బిఎల్ఓ యాప్ ద్వారా ఈ వివరాల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ ఓటరు సవరణ ప్రక్రియను ఒక బాధ్యతాయుతమైన కార్యక్రమంగా భావించి దీనిని విజయవంతం చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు,



స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పెద్దలు, యువజన సంఘాలు, విద్యార్థులు పూర్తి స్థాయిలో సహకరిస్తూ భాగస్వాములు కావాలని కోరారు. ఓటరు నమోదుపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మీడియా పాత్ర ఎంతో కీలకమని, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులు, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. బిఎల్ఓల ద్వారా ఇంటింటి సర్వే, బిఎల్ఓ యాప్ ద్వారా వివరాల నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ వనజాకు శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమకారులు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి బాణావత్ వనజా నాయక్ కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వనజా నాయక్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ఆమె పదవీకాలం విజయవంతంగా సాగి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని అభిల షించారు.దీనికి స్పందించిన ఎమ్మార్వో వనజా నాయక్ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆర్ఎంపీ-పీఎంపీ విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,చర్లపల్లి సురేష్ గౌడ్, సిరిసేడు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్లక్ష్యం సహించం

కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 20, ప్రభాతవార్త:**

జిల్లాలోని పేద ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. "పేదవాడికి ప్రభుత్వ ఆసుపత్రే దిక్కు. ఇక్కడ నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తప్పవు" అని కలెక్టర్ హెచ్చరించారు.శనివారం కలెక్టర్ నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఆన్‌లైన్ విధానంలో జరుగుతున్న ఓపీ సేవల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలు, రోజువారీ సగటు ఓపీ సంఖ్య, ఏ విభాగాలకు ఎక్కువ మంది రోగులు వస్తున్నారనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని సందర్శించారు. రోగులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందించాలని, అవసరమైన వారికి తక్షణమే రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోగుల సౌకర్యం కోసం వివిధ విభాగాలను సూచించే సైన్ బోర్డులను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్య సేవల్లో



నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని స్పష్టం చేశారు.ఆసుపత్రి రికార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రికార్డును పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ విభాగాన్ని పరిశీలించిన ఆయన, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శారద, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒడిశా శీతల్ షష్టి మహోత్సవాలలో పెద్దపల్లి ఒగ్గు డోలు నృత్యం

**జాతీయ స్థాయిలో రాఘవపూర్ గ్రామానికి దక్కిన గౌరవం**

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



ఒడిశా శీతల్ షష్టి మహోత్సవాలలో పెద్దపల్లి జిల్లాకు చెందిన ఒగ్గు డోలు నృత్య బృందం అదరగొట్టింది. సంబల్ పూర్ లో వైభవంగా జరిగిన ఉత్సవాల్లో పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన కుంట రాజ్ కుమార్ బృందం తమ ఒగ్గు డోలు నైపుణ్యాన్ని ప్రదర్శించింది. దేశం నలుమూలల నుండి వచ్చిన 50 కి పైగా సంస్కృతులకు చెందిన వేలాది మంది కళాకారుల మధ్య మన ఒగ్గు డోలు ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది. ఒకరిపై ఒకరు నిలబడి డోలు వాయిస్తూ కళాకారులు చేసిన విన్యాసాలు ఒడిశా ప్రజలను కట్టిపడేశాయి. ఈ అద్భుత ప్రదర్శన ద్వారా తమ గ్రామానికి, జిల్లాకు మంచి కీర్తి ప్రతిష్టలు రావడం పట్ల టీం లీడర్ కుంట రాజ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. తమ లాంటి గ్రామీణ కళాకారులకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందిస్తే భారతదేశం అంతటా ఇటువంటి ప్రదర్శనలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సాంస్కృతిక ప్రదర్శన బృందంలో రాఘవపూర్ కు చెందిన ఒగ్గు డోలు కళాకారులు చిమ్ముల్ల అశోక్, ఎలబోయిన కుమార్, మహేష్ చంద్ర, దేవేందర్, జంగిలి రాజు, ఈరు రమేష్, నవీన్, జంగిలి దిలీప్, జంగిలి రాజు, పెద్ది వెంకటేష్ పాల్గొని తెలంగాణ సంస్కృతిని చాటారు.

# ఈర్ల సురేందర్ కొడుకు మృతి కేసులో సాయి చరణ్‌పై తప్పుడు కేసులు

**న్యాయస్థానం ద్వారానే తమకు న్యాయం జరుగుతుందన్న తల్లిదండ్రులు**

**బంధంపల్లి బావి ఘటనపై బాధిత కుటుంబం ఆవేదన**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బంధంపల్లి బావి ఘటనలో తమ కుమారుడు సాయి చరణ్ పై తప్పుడు కేసులు పెట్టించారని కుక్క రవి అనురాధ ఆరోపించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. సుమారు ఏడు నెలల క్రితం జరిగిన ఈర్ల సురేందర్ కుమారుడి మృతితోసాయి చరణ్‌కు



ఎలాంటి సంబంధం లేదన్నారు. రాజకీయ, ఆర్థిక బలంతోనే తమపై ఈ అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. తమ కుమారుడిని అన్యాయంగా జైలుకు పంపినందుకు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతటి పలుకుబడితో తప్పుడు సాక్ష్యాలు సృష్టించినా న్యాయస్థానం ముందు నిజాలు నిలబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కోర్టుల ద్వారానే తమ కుమారుడికి విముక్తి లభిస్తుందని, రాబోయే రోజుల్లో అసలు నిజాలు బయటకు వస్తాయని నమ్ముతున్నట్లు తెలిపారు. తమకు జరిగిన అన్యాయాన్ని న్యాయస్థానం పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

# కొలనూరులో రైళ్ల హాల్టింగ్ కృషి చేయాలని విజ్ఞప్తి

ఓదెల, ప్రభాతవార్త:

కొలనూరు రైల్వే స్టేషన్‌లో అజ్నీ ప్యాసింజర్ (17036), కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ (12758) రైళ్ల హాల్టింగ్ కోసం కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు కొలనూరు వాసులు విజ్ఞప్తి చేశారు. గత 40 ఏళ్లుగా కొలనూరులో ఆగుతున్న అజ్నీ ప్యాసింజర్ నిలిపివేయబడగా, కరోనా కాలం నుంచి కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ కూడా హాల్టింగ్ లేకపోవడంతో ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, రైతులు, పాల, కూరగాయల వ్యాపారులు, ఆసుపత్రులకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రెండు రైళ్లకు కొలనూరులో హాల్టింగ్ కల్పించాలని కోరారు.



# రాజీ మార్గంతో సమయం ధనం ఆదా చేసుకోవచ్చు

**పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**

**జిల్లాలో లోక్ అదాలత్ ద్వారా 1984 కేసుల పరిష్కారం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

లోక్ అదాలత్ లో రాజీ మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా సమయం, ధనం ఆదా చేసుకోవచ్చు అని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం శనివారం రంగంపల్లిలోని జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న అన్ని కోర్టులలో మొత్తం 1984 కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కారమయ్యాయని వెల్లడించారు.అందులో సుల్తానాబాద్ కోర్టుకు సంబంధించినవి 543, గోదావరిఖని కోర్టుకు సంబంధించినవి 519, మంథని కోర్టుకు సంబంధించినవి 196, పెద్దపల్లి, నందిమేడారం కోర్టులకు సంబంధించి 725 కేసులు పరిష్కారమైనట్లు వివరించారు. గోదావరిఖని కోర్టుకు సంబంధించిన ఒక మోటార్ వాహన ప్రమాద బీమా కేసులో 1,14,25,000 రూపాయల భారీ పరిహారాన్ని కక్షిదారులకు ఇప్పించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే లోక్ అదాలత్ లలో కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి కే స్వప్న రాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వంగర భవాని, జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్ మంజుల, డీసీపీ రాంరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకెన రవీందర్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు మేకల మల్లేశం, రాచూరి శ్రీకాంత్, లోక్ అదాలత్ సభ్యులు కే శ్రీధర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, భాను, సంకీర్తన, ఇన్సూరెన్స్ లాయర్ విజయ రంగ రెడ్డి, గోదావరిఖని కోర్టు లాయర్ గోపాల్ రెడ్డి, పోలీస్ అధికారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.



# స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,**
**వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావులకు వినతి**
**స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగళ మహేష్.**





**మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త:** స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మెటుపల్లి స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగళ మహేష్ అన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపు మేరకు శనివారం పట్టణంలోని స్వర్ణకార,మెటుపల్లి వెండి బంగారు వర్తక సన్నఘ, సిల్వర్ జ్యువలరీ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో తమ దుకాణాలు బందు చేసి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం నుండి ర్యాలీగా వెళ్లి..కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నివాసంలో,జువ్వాడి భవన్ లో వారి సిబ్బంది కి వినతిపత్రం అందచేసి వారికి ఫోన్ ద్వారా వివరించడం జరిగింది.అలాగే ఆర్డీవో నరసింహ రావు కు సైతం తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందచేశారు.ఈసందర్భంగా స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగళ మహేష్ మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్రం సాధించడంలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల పాత్ర గణనీయమైనదని, సాధించిన తెలంగాణలో స్వర్ణకారుల బతుకులు బాగుపడతాయని అనుకున్నాము,కానీ నేడు స్వర్ణకారుల పరిస్థితి నానాటికి దిగజారిపోత్తు దని పేర్కొన్నారు.కార్పొరేట్ వారు పెద్ద ఎత్తున పెట్టుబడులతో జువెలరి షాపులు నెలకొల్పుతూ, మోసపూరిత ఆర్భాటపు ప్రకటనలు చేస్తూ స్వర్ణకారులను దెబ్బతీస్తున్నారని, దయచేసి మా వినతులు మన్నించి స్వర్ణకారులనుఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతులు..1. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటుచేసి పాలకమండలి నియమించాలి.2. జి.వో. 272ను సవరణ చేసి పటిష్టంగా అమలు పరిచి స్వర్ణకారులను దొంగ బంగారం రికవరీల నుండి కాపాడాలి.3. 50 సం.రాలు దాటిన స్వర్ణకార వృత్తిదారులకు గీత, నేత కార్మికులకు ఇచ్చేవిధంగా రూ. 5,000/ పింఛన్ మంజూరి చేయాలి.పై డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లకు సైతం విన్నవించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు బెజ్జారపు నవీన్,కార్యదర్శి తిప్పర్తి వెంకటేష్, ఉపాధ్యక్షుడు గాలిపల్లి నాగరాజు, కోశాధికారి ఇల్లెందుల ఉదయ్,సహాయ కార్యదర్శి తోగిటి నరేష్, సిల్వర్ జువెలరీ మర్చంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెజ్జారపు రఘునాథ్, కార్యదర్శి కోటగిరి తిరుమల్, కోశాధికారి తునికి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లతోనే సత్వర న్యాయం

**జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి.**



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** లోక్ అదాలత్ ల ద్వారానే కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం మెట్ పల్లి కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరస్పరం కక్షిదారులు సమస్యని రాజీ చేసుకోవడం వల్ల సమయంతో పాటూ ఖర్చులు కూడా ఆదా అవుతాయాని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ అయినా కేసుల్లో అప్పీల్ కూడా ఉండదని తెలిపారు. అనంతరం నిర్వహించిన రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 1645 కేసుల్ని పరిష్కారం చేసారు. ఇట్టి కేసుల్లో పరస్పరం రాజీ ద్వారా 97, మీడియాషన్ ద్వారా 16, అడ్మిషన్స్ ద్వారా 58, పియల్సి ద్వారా 25, ఎస్టీసీ ద్వారా 1449 లు ఉన్నాయి. అడ్మిషన్స్ ద్వారా రూపాయలు 4, 56, 200 లను కక్షిదారులు చెల్లించారు. పియాల్సి ద్వారా బ్యాంకులకు రూపాయలు 6, 78, 629 లను రైతులు చెల్లించారు. ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, ఏపీపి జి. ప్రణయ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, లోక్ అదాలత్ మెంబెర్స్ వద్దేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, మీడియాషన్ సభ్యులు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణుగోపాల్, పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, గడ్డం శంకర్ రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, పుప్పాల భానుమూర్తి, వేముల సునీల్, పసునూరి సుదర్శన్, మామిడిపల్లి విజయలక్ష్మి, పడిగేల శ్రీనివాస్, గజ భీంకర్ వెంకటేష్, నీరటి రమణ, మార్క వంశీ, తలారి రాజశేఖర్, కోల అశోక్, ద్యావని సత్యనారాయణ, అందె సంజయ్ కుమార్, తుల రాజేందర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యం

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :**



నీట్2026 పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక సౌకర్యాన్ని కల్పించింది. జూన్ 21న నిర్వహించనున్న నీట్ పరీక్షకు వెళ్లే విద్యా ర్థులు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని మెట్‌పల్లి డిపో మేనేజర్ డి. హరి శనివారం స్థానిక విలే కరులతో తెలిపారు. విద్యార్థులు తమ నీట్ హాల్ టికెట్‌ను చూపించి ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నీట్ పరీక్ష రాసే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని డిపో మేనేజర్ సూచించారు.

## స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని వినతి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



స్వర్ణ కారులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక తహసిల్దార్ రాచకట్ల సురేష్ కు శనివారం వినతిపత్రం అందించారు.మండల సర్ణకార సంఘం అధ్యక్షుడు వెగ్గళ్లం రాధకిషన్,విశ్వబ్రహ్మణ సంఘం మండల అధ్యక్షుడు చిలుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విన్నవించారు. వారు మాట్లాడుతూ స్వర్ణ కార సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత బతుకులు బాగుపడుతాయనుకున్న మేము రోడ్డున పడ్డామన్నారు.కార్పొరేట్ వారు పెద్దయెత్తున పెట్టు బడులు పెడుతూ జ్యువెలరీ షాపులు ఏర్పాటు చేసి మోసపూరిత ఆర్భాటాలు ప్రకటనలతో దెబ్బతీస్తున్నారన్నారు.వినతులు మన్నించి స్వర్ణ కారులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోస్వర్ణ కార సభ్యులు మారుపాక అనిల్ కుమార్,అనుపురం చిరంజీవి,చిలుముల రమేష్,కట్ట రవీంద్ర చారీ,వెగ్గళ్లం శ్రీను,వెగ్గలం విజయ్, పరిపూర్ణ చారి ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త

## రైత్నాగాన్ని వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో రైత్నాగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని, రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గం లోని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ర్నాష్ట్రలో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయని,దేశానికే వెన్నెముకగా నిలిచిన రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. అన్నపూర్ణగా ఎదిగిన తెలంగాణలో అన్నదాతలను అనాథలుగా మార్చే పరిస్థితులు తీసుకొచ్చారని, కేంద్రం నిర్దేశించిన కోటా వరకు మాత్రమే పంటలు కొనుగోలు చేస్తామని,రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఒక్క గింజ కూడా కొనదని చెప్పడం రైతుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేస్తూ..బీఆర్ఎస్ ప్రభుత్వం రైతును కేంద్రంగా చేసుకుని రైతుబంధు, రైతుబీమా,సాగునీటి ప్రాజెక్టులు,మిషన్ కాకతీయ వంటి పథకాలను అమలు చేసిందని తెలిపారు.మిషన్ కాకతీయ ద్వారా వేలాది చెరువుల పునరుద్ధరణ చేసి భూగర్భ జలాలను పెంచామని,కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రయత్నం చేశామని అన్నారు.రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందించి, రైతు కుటుంబాలకు భరోసాగా రైతుబీమా పథకాన్ని అమలు చేశామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని,వెంటనే ధాన్యం కొనుగోళ్లపై స్పష్టమైన విధానం ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మారు సాయిరెడ్డి,ఎలాల దశరథ్ రెడ్డి,దారిశెట్టి రాజేష్, తోట శ్రీనివాస్,ఎనగందుల శ్రీనివాస్ గౌడ్,పూదరి సుధాకర్ గౌడ్,అన్వర్, ఆరెళ్ల రాజగౌడ్,ఒజ్జెల శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్,నగేష్,ముదం శరత్,శ్యామ్,జియా,పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని పాఠశాల విద్యార్థుల జలాభిషేకం



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** వర్షాలు కురవాలని మండలంలోని వేంపేట్ గ్రామంలో ప్రైవేటు పాఠశాల విద్యార్థులు శనివారం గ్రామంలో దేవ లయాలకు వెళ్లి..దేవతా మూర్తుల విగ్రహాలకు జలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయానికి వర్షం ఎంత ముఖ్యమో,రైతు తన పంట కోసం ఎంతటి కష్టాన్ని అనుభవిస్తాడో నేటి విద్యార్థులకు తెలియజేయాలనే సంకల్పంతో..జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి,మార్గదర్శి పాఠశాల కరస్పాండెంట్ ఏలేటి లక్ష్మిల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి గ్రామంలోని దేవాలయాలను సందర్శించి, దేవతామూర్తులకు జలాభిషేకాలు నిర్వహిస్తూ మంచి వర్షాలు కురవాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆనందంగా జీవించాలని ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వర్షం యొక్క ప్రాముఖ్యత, రైతు పడే శ్రమ,వ్యవసాయం యొక్క విలువ గురించి వివరించారు. నేటి తరానికి వ్యవసాయం పట్ల అవగాహన కల్పిస్తూ, రైతు దేశానికి అన్నదాత అనే విషయాన్ని పిల్లల మనసుల్లో నాటే ప్రయత్నం చేశారు. అలాగే ప్రకృతి పరిరక్షణ, నీటి సంరక్షణ, రైతుల పట్ల గౌరవ భావం వంటి విలువలను పెంపొందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

# వృద్ధులకు సేవ చేయడం మానవతా ధర్మం

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గంభీరావుపేట "మా" అభాగ్యుల వృద్ధాశ్రమం సందర్శవృద్ధులకు పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ**

**గంభీరావుపేట, ప్రభాతవార్త**

:వృద్ధులకు సేవ చేయడం గొప్ప మానవతా ధర్మమని వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బియ్యం, కిరాణా సరుకులు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. సమాజంలో వృద్ధులు, నిరాశ్రయులు, అనాథల సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వృద్ధుల సేవ చేయడం మానవతా



ధర్మమని పేర్కొన్నారు. అవసరమైన వారికి సేవలు అందించడంలో జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సాగౌడ్ లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలంలోని గోపాల్ రావు పల్లె, దేశాయి పల్లె గ్రామాలలో మహిళా స్వశక్తి సంఘ భవనాలకు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ మేరకు రెండు గ్రామాల్లో వివో భవనలకు 20 లక్షల రూపాయలు మంజూరు కాగా కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.అలాగే లక్ష్మీపూర్ గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి గోదాం నిర్మాణానికి కేక మహేందర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు.కాంగ్రెస్



పార్టీ పేద,బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేసి అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని,సర్పంచులు,మండల కాంగ్రెస్ నాయకులు,మహిళా సంఘం నాయకులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## చినుకురాలదు...చింత తీరదు

**వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతన్న**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలో వర్షాభావ పరిస్థితులు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.జూన్ నెల మూడవ వారం గడిచినా ఇప్పటి వరకు వర్షాలు కురవకపోవడంతో సాగు పనులు నిలిచిపోయాయి.వానల కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు.వరి నార్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.ఇప్పటికే దున్నిన పొలాలు ఎండిపోతుండటంతో రైతుల ఆందోళన మరింత పెరుగుతోంది. వరి,పత్తి,మొక్కజొన్న తదితర పంటల సాగుకు అనుకూల సమయం దాటిపోతుండటంతో రైతులు ఆవేదన పడుతున్నారు.కొన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు రైతులు పొడి దుక్కిలోనే విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.విత్తనాలు,ఎరువుల కోసం అప్పులు చేసిన రైతులు వర్షాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రుతుపవనాల ఆలస్యంతో భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టాయి.త్వరగా విస్తారంగా వర్షాలు కురిసి సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడాలని రైతులు కోరుతున్నారు.అధికారులు పరిస్థితిని గమనించి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు

## అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలి

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**గంభీరావుపేట పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ**

**గంభీరావుపేట, ప్రభాతవార్త**

:గంజాయి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా శనివారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మిత తనిఖీ చేశారు. స్టేషన్లోని కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తు బాధితులకు చట్టపరిధిలో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు. నేనుసైతం కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు నేరాల నియంత్రణలో, కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో



ప్రజలను భాగస్వామ్యం చేయాలని కోరారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకం అవుతూ సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు , గంజాయి , డ్రగ్స్ వలన కలుగు అనర్ధాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రాత్రి వేళల్లో గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, ప్రస్తుతం వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారము గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ ఆధ్వర్యంలో ముందస్తు యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదేశానిదేనని అన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు వివిధ యోగాసనాలను ప్రదర్శించగా ఉపాధ్యాయులు కూడా వారితో కలిసి యోగాసనాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## నేడే అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రముఖ యోగా గురువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో**

**ప్రపంచ యోగా దినోత్సవం**

**ప్రభాతవార్త సుబేదారి:**



గత 25 సంవత్సరాలు యోగ గురువుగా..... మానవసేవయే మాధవసేవగా భావించి ఉన్నత విద్యను అభ్యసించి యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భావించి గత 25 సంవత్సరాలుగా 169 గ్రామాలలో సుమారు రెండు లక్షల మందికి ఉచిత యోగా శిక్షణ శిబిరాలను నిర్వహించిన ప్రముఖ యోగ గురువు పోశాల. శ్రీనివాస్ మనందరికీ ఆదర్శప్రాయుడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ సోషియాలజీ, తిరుపతిలోని రాష్ట్రీయ సాంస్క్రిట్ విద్యార్థిలో యోగా డిప్లమా పూర్తి చేసి ప్రజలందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని సదుద్దేశంతో నిరంతరం యోగా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి... నేటి కాలంలో ప్రజలందరినీ ఇబ్బంది పెడుతున్న దీర్ఘకాలిక రుగ్మతలైన బీపీ, షుగర్, అల్సర్, ఆస్తమా, నిద్రలేమి, థైరాయిడ్ నుండి ఉపశమనం పొందడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నాడు. కాకతీయ యూనివర్సిటీకి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం. శ్రీనివాసరావు గారి ప్రోత్సాహంతో గ్రామీణ ప్రాంతాల్లో నీ ప్రజలకి ఆనాటి నుంచి నేటి వరకు యోగా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయటం అభినందనీయం. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలోని ప్రజలందరూ దినచర్యలో భాగంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 30 నిమిషాల పాటు ప్రాణాయామం, ఆసనాలు, ధ్యానం చేయాలని కోరారు. ఈ దేశంలో పుట్టిన యోగ విశ్వవిజేతగా అంతర్జాతీయ యోగా దినోత్సవం గా నిర్వహించుకోవడం భారతీయులందరికీ గర్వకారణం. ముఖ్యంగా విద్యార్థులు, యువత ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని తెలియజేశారు. గడిచిన 25 సంవత్సరాలుగా ఎన్ ఎస్ ఎస్ ,ఎన్ సి సి వారికి మరియు ప్రభుత్వ ప్రైవేటు కళాశాల విద్యార్థిని విద్యార్థులకు యోగా శిక్షణ ఇవ్వడంతో పాటు అనేక ధార్మిక సంస్థలలో కూడా యోగ అభ్యాసం చేయించడం జరుగుతుందని తెలియజేశారు. కరోనా సమయంలో తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హనంకొండ నక్కల గుట్టలోని హరిత కాకతీయ లో సుమారు పదివేల మందికి యోగ శిక్షణను అందించడం జరిగిందని తెలియజేస్తూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ చారిత్రాత్మకమైన ఖిలా వరంగల్ కోటలో, పద్మాక్షి దేవాలయంలో, శ్రీ భద్రకాళి దేవాలయంలో, శ్రీ వేయి స్తంభాల దేవాలయంలో, కోటగుళ్ళు, కొత్తకొండ ఇలా అనేక మైనటువంటి ప్రదేశాల్లో కూడా యోగ నేర్పించడం జరిగిందని తెలియజేశారు. 25 సంవత్సరాలుగా చేస్తున్న కృషికి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక అవార్డులతో పాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఉత్తమ యోగ ఉపాధ్యాయుడిగా అనేక అవార్డులు తీసుకోవడం జరిగింది. తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, జిల్లా యూత్ అవార్డు తో పాటు జిల్లా నెహ్రూ యువ కేంద్రం వారు వికాస తరంగిణి ధార్మిక సంస్థ మరియు లయన్స్ క్లబ్ రోటరీ క్లబ్ అనేక ఆధ్యాత్మిక సంస్థల చే అవార్డులు అందుకోవడం జరిగిందని తెలియజేశారు. 2026 ఒక సంవత్సరం తెలంగాణ పర్యాటక శాఖ మరియు వికాస తరంగిణి ఆధ్వర్యంలో హనంకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించబోతున్నట్లు ప్రముఖ యోగా గురువు శ్రీనివాస్ తెలియజేశారు.

# అధికారులను కదిలించి.. బడి తాళాలు తెరిపించి

**-మూతబడిన బడిని తెరిపించిన ప్రజా నాయకుడు!**

**-రంగాసాగర్ గ్రామ సర్పంచ్ బోడ సాగర్**

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం రంగసాగర్ గ్రామ సర్పంచ్ సాగర్. కొన్ని సంవత్సరాల క్రితమే మూతబడి, ఎవరూ పట్టించుకోని రంగసాగర్ ప్రభుత్వ పాఠశాలను సర్పంచ్ తన సొంత బాధ్యతగా భావించి, నిరంతర శ్రమతో తిరిగి పునఃప్రారంభింపజేశారు. నిజమైన ప్రజాప్రతినిధి అంటే కేవలం సిమెంట్ రోడ్లు వేయడమే కాదు, గ్రామంలోని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యా వ్యవస్థను కాపాడటమని నిరూపించారు. మారుమూల గ్రామాల్లోని వెనుకబడిన వర్గాల పిల్లలు చదువుకు దూరం కాకూడదనే కృతనిశ్చయంతో ఆయన అధికారుల చుట్టూ తిరిగారు. స్థానిక విద్యాశాఖ అధికారి నాగభూషణం ను ఒప్పించి వారి సహకారంతో, స్థానిక ఉపాధ్యాయులు అనిల్ నిరంతర కృషితో, గ్రామానికి మళ్లీ ప్రభుత్వ పాఠశాలను తీసుకువచ్చిన సర్పంచ్ చొరవపై గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారు. గ్రామంలో విద్యా జ్యోతిని వెలిగించిన సర్పంచ్ సాగర్ కి రంగసాగర్ ప్రజలు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ పాలనలోనే కాకుండా, విద్యా రక్షణలోనూ సర్పంచ్ ముందుండడం తమ అదృష్టమని గ్రామస్తులు కొని యాడారు. ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం కోసం తన పోరాటం నిరంతరం కొనసాగు తుందని ఈ సందర్భంగా సర్పంచ్ సాగర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగభూ షణం, సర్పంచ్ బోడ సాగర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు అనిల్, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు , స్థానిక ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**





జగిత్యాల మండలం రూరల్ పరిధిలోని కల్లెడ, అంతర్గం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై, నూతన గృహాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన రాచకొండ లక్ష్మీ మ్ఎల్లయ్య దంపతుల నూతన గృహాన్ని,అలాగే అంతర్గం వడ్డెర కాలనీ గ్రామంలో బోదాసు లావణ్యనర్సయ్య దంపతుల ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. కొత్త ఇండ్లలోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబాలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా కుటుంబాలకు అంతా శుభం కలగాలని ఆకాంక్షిస్తూ, వారికి నూతన వస్త్రాలతో పాటు చీరను కానుకగా బహూకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగోత్రి పరశురామ్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,పాక్స్ చైర్మన్ సందీప్ రావు, మాజీ సర్పంచ్ మహేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీ రాజన్న, ఎంపీఓ రవి బాబు, నాయకులు బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ గొల్లపల్లి రాజన్న,రమేష్,అంజి,మంచాల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూబీఐ మేనేజర్‌కు ఘన వీడ్కోలు

**బదిలీపై వెళుతున్న సంజీవ్ కుమార్‌కు ప్రజాప్రతినిధులు, ఖాతాదారుల ఘన సన్మానం**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దాదాపు మూడు సంవత్సరాల పాటు మేనేజర్‌గా సేవలందించిన సంజీవ్ కుమార్ బదిలీపై ఇతర ప్రాంతానికి వెళ్లనున్న నేపథ్యంలో శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, ఖాతాదారుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, బ్యాంక్ సిబ్బంది, బ్యాంకు మిత్రలు (బీసీలు), సెర్ప్ఐకేపీ సిబ్బంది, ఖాతాదారులు, గ్రామ ప్రజలు పాల్గొని సంజీవ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన కృషి ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. తన పదవీకాలంలో అందించిన సహకారానికి ఖాతాదారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బందికి సంజీవ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కొడిమ్యాల ప్రజల నుంచి తనకు లభించిన ఆదరణను ఎప్పటికీ మరువలేనని ఆయన అన్నారు. ఆయన భవిష్యత్తు బాధ్యతల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషన్ రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షుడు నారాయణ గౌడ్, కెడిసిబి మాజీ డైరెక్టర్ మల్లిఖార్జున్ రెడ్డి, ఏపియం మల్లేశం, బ్యాంకు సిబ్బంది, గోల్డ్ అప్రైసర్ స్వామి, బ్యాంకు ఖాతా దారులు, ఐకెపి సిబ్బంది, బ్యాంకు మిత్రలు మండలం లోని వివిధ గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# సర్కారు బడిలో కేజీ తరగతులు ప్రారంభించిన సర్పంచ్ కుక్కునూరీ వంశీ

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**





జగిత్యాల రూరల్ నర్సింగాపూర్ మండల పరిధిలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపునకు చిహ్నంగా నూతనంగా నాంది పలికిన ప్రీప్రైమరీ విభాగాన్ని గ్రామ సర్పంచ్ కుక్కునూరీ వంశీ ఘనంగా ప్రారంభించారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సర్పంచ్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి చిన్నారుల తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం కార్పొరేట్ స్థాయికి దీటైన ప్రాథమిక విద్యను అందించాలనే సంకల్పంతో ఈ ప్రీ ప్రైమరీ విభా గాన్ని అందు బాటులోకి తెచ్చినట్లు పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, తల్లిదం డ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్ల కుండా ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే తమ పిల్లలను చేర్పించి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు గంగా యమున, విద్యా కమిటీ సభ్యులు,గ్రామ ప్రముఖులు, విద్యార్థుల తల్లిదం డ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన విద్యా విభాగానికి శ్రీకారం చుట్టిన ప్రజాప్రతినిధులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జగిత్యాల వార్త



# సువిద్య పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని సువిద్య స్మార్ట్ స్కూల్‌లో శనివారం ముందస్తుగా యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయామం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. నిత్యం యోగా సాధన చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, కండరాలు దృఢపడి శరీరం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందని పేర్కొన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఎదురయ్యే శారీరక, మానసిక ఒత్తిళ్ల నుండి ఉపశమనం పొందడానికి యోగా ఒక అద్భుతమైన మార్గమని వివరించారు. ప్రతిరోజు యోగా చేసేవారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని, ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆయుష్షు పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ యోగా విశిష్టతను, దాని ద్వారా లభించే మేధోసంపత్తిని ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తుచేశారు. ప్రపంచ దేశాల అధినేతలకు యోగా గొప్పతనాన్ని వివరించి, దీనికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకురావడం వల్లే నేడు ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పుస్తకాల పంపిణీ

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జగిత్యాల పట్టణంలోని వాణినగర్ గల భగిని నివేదిత బాలికల ఆవాసంలో శనివారం చిన్నారులకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు మేడిపల్లి రాధా, రచన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆవాసంలోని వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవోష్ణ, బీరెల్లి స్వప్న, నిర్మల సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రాజేశంగౌడ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి ఆంజనేయులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** మాజీ సీనియర్ మంత్రివర్యులు, మాజీ తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్‌కి ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, హైదరా బాద్‌లోనివారి నివాసంలో ప్రముఖ సిద్ధాంతి హరినాథ్ శర్మ మాజీ మంత్రివర్యులు నేరెళ్ల ఆంజనేయులు భారత రాష్ట్ర సమితి స్టేట్ లీడర్ యూసుఫ్ అలీ మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు శ్రీ గోడిశెల రాజేశం గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.



## మాజీ మంత్రి హరీష్ రావు నా పై పెడుతున్న కేసులకు భయపడే ప్రసక్తే లేదు...

### కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్

*జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:*

మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని, సాక్ష్యాలతో సీబీఐ, ఈడి లకు కాగ్ నివేదికలో వెల్లడించినట్లు ఆయన తెలిపారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మెన్ తిప్పారపు సంపత్ తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు పాపాల పుట్ట ఒక్కొక్కటిగా బయటకు తీస్తానని తన అవినీతి గురించి మాట్లాడితే కేసులు పెడుతున్నారని ఆ కేసులకు భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని ఆర్థిక శాఖ మంత్రిగా కాలేశ్వరం ప్రాజెక్ట్ లో వేలకోట్ల రూపాయలు అవినీతి జరిగిందని దానిలో మాజీ మంత్రి హరీష్ రావు వాటా ఉందని కాగ్ నివేదికతో పాటు జడ్జిస్ పిసి గోష్ కమిషన్ ఒక నివేదిక ఇచ్చింది, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వందల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని దేశంలో అత్యున్నతమైన సంస్థ అయిన కాగ్ నివేదికలో మాజీ మంత్రి హరీష్ రావు అవినీతికి పాల్పడ్డాడని కాగ్ నివేదిక స్పష్టంగా చేసిందన్నారు. నీతి మాటల మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల రూపాయల అవినీతి ఎలా చేసిండో తన అవినీతి సాక్ష్యాదారలతో సహా అతి త్వరలో సిబిఐ, ఈడికి ఫిర్యాదు చేస్తా, హరీష్ రావు ఆరోగ్య మంత్రిగా 407 కోట్ల రూపాయలు ఎటు వాళ్ళయో వాటికీ ఎలాంటి ఆధారాలు గాని, రికార్డులు గాని, బిల్లులు గాని, ఏవి కూడా లేకపోవడం కాగ్ అధికారులకు చాలా ఆశ్చర్యని నింపిందన్నారు. హరీష్ రావు అవినీతి చేశాడని కాగ్ తన నివేదికలో తెలిపిందని, ఈ ట్రిబుల్ షూటర్ హరీష్ రావు తన అసమర్థత వాళ్ళ వైద్య శాఖలో 56 శాతం వైద్య ఉద్యోగ పోస్టులు భర్తీ చేయలేదు అని తెలిపిందన్నారు. వైద్యమంత్రిగా ఈ ట్రిబుల్ షూటర్ హరీష్ రావు తన హయాంలో వైద్యంపై దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతో తెలంగాణ రాష్ట్రం పోలిస్తే వైద్యరంగం పై చేసిన వ్యయం 11:75 శాతం తక్కువగా ఉందని కాగ్ నివేదికలో పేర్కొంది ఇలాంటి అసమర్థుడు ట్రిబుల్ షూటర్ ఎలా అవుతాడని సూటిగా మాజీ మంత్రి హరీష్ రావును ప్రశ్నిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా హరీష్ రావు పనిచేస్తున్నప్పుడు కోట్ల రూపాయలకు హరీష్ రావు కక్కుర్తి పడి వేలకోట్ల రూపాయల భూమి 17 ఎకరాలు ఫార్మాసిటీ పేరుతో ఉచితంగా ఫార్మా కంపెనీలకు ఇవ్వడం వెనుక ఫార్మా కంపెనీ యజమానిలు కోట్ల రూపాయలు హరీష్ రావుకు ఇవ్వడం జరిగింది ఆ ఫార్మా కంపెనీల నుండి ఆ భూమి ఇప్పుడే ప్రభుత్వం స్మార్ట్ సిటీ కోసం వెనుకకు తీసుకోవడంతో మళ్లీ ఆ ఫార్మా కంపెనీ యజమానులు తన డబ్బులు తనకు ఇవ్వాలని మాజీ వైద్యమంత్రి హరీష్ రావు పై ఒత్తిడి పెంచడంతో మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ సిటీని కూలుస్తాం అని మాజీ మంత్రి హరీష్ రావు మాయ మాటలతో ఫార్మా కంపెనీ యజమానులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. మాజీ మంత్రి హరీష్ రావుకు తనకు ధైర్యం ఉంటే తాను ఎలాంటి అవినీతికి పాల్పడకుంటే ప్రజల మధ్య బహిరంగ చర్చకు రావాలని సాక్ష్యాలతో నిరూపిస్తానని కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్ పిలుపునిచ్చారు.







## నూతనంగా నిర్మించే శివాలయంలో కొబ్బరికాయ కొట్టిన కాంగ్రెస్ నేత ప్రణవ్..

*జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:*

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ నాయకుడు వొడితల ప్రణవ్ కు గ్రామస్తులు టపాసులు పేల్చి ఘన స్వాగతం పలికారు. శనివారం యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ



నాయకులు, కార్యకర్తలు కలిసి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేస్తూ రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, యువత సాధికారత, సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని, రాహుల్ గాంధీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు విలాసాగర్ గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్, రాచపల్లి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ రాసపల్లి సమ్మయ్య, రాచపల్లి వంశీ, మోరే శివ, గరిగంటి సురేష్, ఉండాడి కుమార్, వేల్పుల కుమార్, బిట్ల అశోక్, చిలుక రాజు, ముంజాల శంకర్, ఇమ్రాన్న, శశి, రాచపల్లి సమన్, రాచపల్లి రజనీకుమార్, మోర్ హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు పలువురు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కమలాపూర్ - అందరి బాధ్యత కావాలి

### 'ఊరి కోసం ఒకరోజు' శ్రమదానంలో

### పాల్గొన్న కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి

*కమలాపూర్: ప్రభాత వార్త.కమలాపూర్:*

గ్రామ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు సర్పంచ్ పబ్బు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'వారంలో ఊరి కోసం ఒకరోజు' కార్యక్రమానికి కమలాపూర్‌లో విశేష స్పందన లభిస్తోంది. గ్రామంలో సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేని నేపథ్యంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తాజాగా జరిగిన శ్రమదానంలో కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి తన సిబ్బందితో కలిసి పాల్గొని గ్రామస్తులకు స్ఫూర్తినిచ్చారు. సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కమలాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం, సీఐ నవీన్, ఎస్ఐ దిలీప్, కమలాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం, పనుగట్ల స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, యువత, గ్రామస్తులతో కలిసి వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వం లేదా పంచాయతీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా తీసుకోవాలన్నారు. "ప్రతి ఒక్కరూ వారానికి ఒకరోజు ఊరి కోసం కేటాయిస్తే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుంది. సర్పంచ్ సతీష్ చేపట్టిన ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. యువత, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయం. సమాజ సేవలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది" అని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలను పరిశుభ్రంగా ఉంచగలమని, 'స్వచ్ఛ కమలాపూర్' అందరి లక్ష ్యంగా మారాలని పాల్గొన్నవారు



## కాంగ్రెస్ పాలనలో దగా పడ్డ రైతు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

కేంద్రంపై నెపం నెడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడవల్లి కొండాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. శనివారం హుజురాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... రైతుల పట్ల ప్రస్తుత ప్రభుత్వ నిరక్ష ్య వైఖరిని ఎండగట్టారు.

కేంద్రం నిర్దేశించిన కోటాకు మించి అదనంగా ఒక్క గింజ కూడా కొనబోమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం రైతుల పాలిట శాపంగా మారిందని నాయకులు మండిపడ్డారు. ఈ నిర్ణయం రైతులను దళారుల పాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రైతుల పండించిన ప్రతి గింజ కొనాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక ఆ మాటను ఎందుకు గాలికొదిలేశారని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన బోనస్ హామీ, వంద శాతం కొనుగోలు వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు రైతుబంధు సాయాన్ని రూ. 15 వేలకు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని, ప్రభుత్వ నిరక్ష ్యంతో రైతుబీమా ప్రీమియంలు సకాలంలో చెల్లించక ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, మరోవైపు యూరియా కొరత సృష్టించి రైతులను క్యూ లైన్లలో నిలబెడుతున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో కల్లాల వద్దే రైతులు రోజుల తరబడి తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అన్నారు.

**కేసీఆర్ హయాంలో పండుగలా వ్యవసాయం....**

తెలంగాణ రాకముందు కన్నీటి గాథగా ఉన్న వ్యవసాయాన్ని కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పండుగలా మార్చిందని వారు గుర్తు చేశారు. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ, కాళేశ్వరంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించామని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత తమదేనన్నారు. గత ప్రభుత్వంలో రైతుబంధు కింద రూ. 72 వేల కోట్లు, రుణమాఫీ కింద రూ. 29 వేల కోట్లు, రైతుబీమాకు రూ. 6,800 కోట్లకు పైగా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసి అండగా నిలిచామని వివరించారు.

తెలంగాణ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన రైతు వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే, రైతాంగాన్ని ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, మండ సతీష్, తాళ్లపల్లి శ్రీనివాస్, తులసి లక్ష ్మణమూర్తి, కొలిపాక సమ్మయ్య, రాజ్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## రాజీమార్గమే రాజమార్గం లోక్ అదాలత్‌లో 655 కేసుల పరిష్కారం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

క్షణికావేశంలో కేసులు పెట్టుకుని న్యాయస్థానాల చుట్టూ తిరగడం వల్ల తీవ్రంగా నష్టపోతామని, ఉభయ వర్గాలు కూర్చుని మాట్లాడుకుని రాజీ పడటమే అసలైన రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. చిన్న చిన్న వివాదాలను పట్టుకుని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి సమయం, ధనం వృథా చేసుకోవడం కంటే లోక్ అదాలత్ ద్వారా సయోధ్య కుదుర్చుకోవడం ఇరు వర్గాలకు శ్రేయస్కరమని ఆయన సూచించారు. హుజురాబాద్ కోర్టు సముదాయంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల సివిల్, క్రిమినల్ తదితర మొత్తం 655 కేసులకు ఇరు వర్గాల అంగీకారంతో శాశ్వత పరిష్కారం చూపారు. కక్షి దారులకు సత్వర న్యాయం అందించే ఈ బృహత్తర కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జితో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ, సాయి శ్రీ పాల్గొన్నారు. వీరితో పాటు లోక్ అదాలత్ సభ్యులు వీణా ప్రణతి, బోనగిరి కుమారస్వామి, ఏ. వెంకటేశ్వర రావు, ఏ. లింగమూర్తి, పలువురు పోలీసు అధికారులు, వివిధ సంస్థల ఉద్యోగులు పాల్గొని సేవలు అందించారు.



# పెద్దపల్లి వార్త

## విద్యా ప్రమాణాల పెంపులో పెద్దపల్లి జిల్లా అగ్రగామి

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు**

**అవార్డు అందుకున్న కలెక్టర్ కోయ శ్రీహర్షకు సత్కారం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

విద్యా ప్రమాణాల పెంపులో పెద్దపల్లి జిల్లా అగ్రగామిగా నిలిచింది అని ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కొనియాడారు. శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో విప్ విజయరమణ రావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యా ప్రమాణాల పెంపులో పెద్దపల్లి జిల్లా అగ్రగామిగా నిలిచినందుకుగాను శుక్రవారం రోజున హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గవర్నర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, జిల్లా విద్యా రంగంలో సాధించిన ఈ విజయం అభినందనీయమన్నారు. విద్యా ప్రమాణాల పెంపునకు కలెక్టర్ కోయ శ్రీహర్ష తీసుకున్న చర్యలు, నిరంతర పర్యవేక్షణ వల్లే పెద్దపల్లి జిల్లాకు ఈ అరుదైన గౌరవం దక్కిందని పేర్కొన్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గవర్నర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా పెద్దపల్లి జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



## మత్స్య రంగం ద్వారా రైతులు మహిళా సంఘాలకు ఉపాధి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



మత్స్య రంగం ద్వారా రైతులు మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం కల్పించే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అక్రమ చేపల చెరువులు, ఫిష్ కేజీల ఏర్పాటు, ఉపాధి అవకాశాలపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎల్లంపల్లి జలాశయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే ఫిష్ కేజీల ఏర్పాటు జరగాలని, ఇందులో మహిళా సంఘాలు, రైతు సంఘాలను భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జలాశయ విస్తీర్ణంలో కేవలం 1 శాతం భూభాగాన్ని మాత్రమే ఫిష్ కేజీల ఏర్పాటుకు వినియోగించవచ్చని తెలిపారు. ఎల్లంపల్లి జలాశయంలో మొత్తం 120 ఫిష్ కేజీలను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ఒక్కో కేజీ పొడవు 7.5 మీటర్లు, లోతు 4 మీటర్లుగా ఉంటుందని, 12 కేజీలతో ఒక బ్యాటరీ చొప్పున మొత్తం 10 బ్యాటరీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కేజీల్లో బ్లాక్ కెలాథియా చేపల పెంపకం చేపట్టనున్నట్లు తెలిపారు. ఒక్కో బ్యాటరీ ఏర్పాటుకు వాకింగ్ ట్రాక్‌తో కలిపి సుమారు రూ.28 లక్షల వ్యయం అవుతుందని తెలిపారు. 6 నుంచి 7 నెలల్లో చేపలు 600 నుంచి 700 గ్రాముల బరువుకు పెరుగుతాయని, ఒక్కో కేజీ ద్వారా సుమారు రూ.30 వేల లాభం వచ్చే అవకాశం ఉందన్నారు. ఫిష్ కేజీల నిర్వహణలో మండల స్థాయి మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతు సంఘాలను భాగస్వామ్యం చేయాలని, ఆసక్తి కలిగిన రైతులను గుర్తించి రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ) ఏర్పాటు చేయాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల్లోనే యువతకు శిక్షణ అందించాలన్నారు. ఈ సమావేశంలో సింగరేణి జనరల్ మేనేజర్, జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కీర్తికాంత్, జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం రాజశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, టాస్క్ ఇన్‌చార్జ్ కౌసల్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లితో ఉపాధి వెల్లువ

**మత్స్య రంగంలో మహిళలు, రైతులకు కొత్త అవకాశాలు**

**ఎల్లంపల్లి జలాశయంలో 120 ఫిష్ కేజీల ఏర్పాటుకు ప్రణాళిక**

**ప్రతి రైతుకు ఏడాదికి రూ.2 లక్షల అదనపు ఆదాయం లక్ష్యం**

**ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై కలెక్టర్ శ్రీహర్ష దృష్టి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు జీవనాడిగా నిలిచిన ఎల్లంపల్లి జలాశయం ఇక మత్స్య సంపదకు కేంద్రబిందువుగా మారనుంది. వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తూ రైతాంగానికి అండగా నిలుస్తున్న ఈ జలాశయం, ఇప్పుడు గ్రామీణ ఉపాధి సృష్టికి కొత్త దారులు చూపించనుంది. మత్స్య రంగాన్ని అభివృద్ధి చేసి రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాలకు స్థిరమైన ఆదాయం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ రూపొందిస్తోంది. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మత్స్య రంగం, ఫిష్ కేజీల ఏర్పాటు, ఉపాధి అవకాశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వివరాల ప్రకారం, ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల్లంపల్లి జలాశయంలో 120 ఫిష్ కేజీల ఏర్పాటుకు అవకాశం ఉంది. 12 కేజీలతో ఒక బ్యాటరీ చొప్పున మొత్తం 10 బ్యాటరీలను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో బ్లాక్ కెలాథియా చేపల పెంపకం చేపట్టి స్థానిక యువత, మహిళా సంఘాలకు ఆదాయ వనరులు కల్పించనున్నారు. ఒక్కో కేజీలో 2,500 చేప పిల్లలను వదలగా, సుమారు 80 శాతం జీవన శాతంతో రెండు వేల చేపలు



పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు. ఆరు నుంచి ఏడు నెలల్లో మార్కెట్‌కు సిద్ధమయ్యే చేపల ద్వారా ఒక్కో కేజీపై గణనీయమైన లాభాలు పొందవచ్చని అంచనా వేస్తున్నారు. ఫిష్ కేజీల నిర్వహణలో మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతు సంఘాలను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లబ్ధిదారుల్లో బాధ్యత, యాజమాన్య భావన పెంపొందేందుకు కనీసం పది శాతం పెట్టుబడిని వారే సమకూర్చే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్న రైతులను సమీకరించి రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ భూముల్లో చేపల చెరువుల ఏర్పాటుకు ముందుకు వచ్చే రైతులకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. చేపల పెంపకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి కనీసం రూ.2 లక్షల అదనపు ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సంప్రదాయ వ్యవసాయానికి అనుబంధంగా మత్స్య సాగును ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. మత్స్య రంగంతో పాటు జిల్లాలో ఉపాధి అవకాశాల పెంపుపైనా కలెక్టర్ దృష్టి సారించారు.

## ఒత్తిడిని జయించే అద్భుత సాధనం యోగా

**ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ**

**ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు ఒత్తిడిని జయించే అద్భుత సాధనమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాలలో ఘనంగా యోగ డే వేడుకలు నిర్వహించారు. యోగా శిక్షకులు, పీఈటీల ఆధ్వర్యంలో విద్యార్థులతో సూర్య నమస్కారాలు, పద్మాసనం, చక్రాసనం, భుజంగాసనం, హలాసనం తదితర యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ యోగా ద్వారా శరీర దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని వివరించారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవర్చుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు సత్యం, సతీష్, జ్యోతి, మేనేజర్ శివ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లతో ఇరు పక్షాలకు సమ న్యాయం

**జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



లోక్ అదాలత్‌ల ద్వారా ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్‌లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గంలో కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కక్షిదారులు వ్యయప్రయాసలకు గురికాకుండా పరస్పర అవగాహనతో వివాదాలను ముగించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ తీర్పులపై ఎలాంటి అప్పీల్‌కు అవకాశం ఉండదని వివరించారు. ఈ సందర్భంగా పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, చీకటి సంతోష్, న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్యానికి ఆనందానికి, ప్రశాంతతకు మార్గం

**గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్**

**గాయత్రి విద్యానికేతన్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** యోగా ఆరోగ్యానికి ఆనందానికి, ప్రశాంతతకు మార్గం అని గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ అన్నారు. శనివారం గాయత్రి విద్యానికేతన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించి, యోగ ద్వారా కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా గురువు, గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూ, విద్యార్థులలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, క్రమశిక్షణ పెంపొందించడానికి, అలాగే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు ఉపయోగపడే పలు యోగాసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న



ఒత్తిడిని తగ్గించుకోవడానికి, మానసిక ప్రశాంతతను పొందడానికి అనుసరించాల్సిన యోగాసనాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, చురుకుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 8వ తరగతికి చెందిన సంపంగి ప్రవీణ్ తన అద్భుతమైన యోగ విన్యాసాలతో అందరినీ ఆకట్టుకొని ప్రత్యేక ప్రశంసలు అందుకున్నాడు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు యోగ యొక్క విశిష్టతను తెలుసుకొని, ప్రతిరోజూ యోగ సాధన చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మహిళా సర్పంచిని సన్మానించిన కేంద్ర మంత్రి బండి

. రామడుగు , ప్రభాత వార్త



ఆత్మనిర్భర్ మహిళ పంచాయత్ పోటీలో దేశవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించిన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని రామడుగు మండలం లో ని కొరటపల్లి గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం నాడు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ దేశంలోనే ప్రథమ స్థానం రావడం కరీంనగర్ జిల్లాకు గర్వకారణం అన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా కొరటపల్లి గ్రామంలో ప్రజలు హర్షం వ్యక్తం చేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించి బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకొని తమ హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారం తోనే ఇంతటి ఘన విజయాన్ని సాధించామని అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి దేశంలోనే ఉత్తమ గ్రామ పంచాయితీగా ఆదర్శంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ వివిధ కుల సంఘాల నాయకులు యువకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నరేందర్ రెడ్డి...



రామడుగు, ప్రభాతవార్త

మండలం లోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది వేణుగోపాల్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలు కావడం, దీనిలో భాగంగా కరీంనగర్ లో చికిత్స పొందడంతో పరిస్థితి విషమించి కాలు కోల్పోయారు... ఈ విషయం విఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి శస్త్ర చికిత్స రోజు 50000. రూపాయలు తక్షణ ఆర్థికసహాయం అందజేశారు. శనివారం నాడు శ్రీరాముల పల్లి గ్రామానికి వెళ్లి బాధితుడు కొన్నా. వేణుగోపాల్ రెడ్డి ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేణుగోపాల్ రెడ్డి ఇద్దరు పిల్లలకు తన విద్యా సంస్థలలో 50 శాతం రాయితీతో విద్యాబోధన అందజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పిల్లల చదువుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మిత్ర బృందం ద్వారా సేకరించిన 25 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. కాగా వెంటనే వేణుగోపాల్ రెడ్డి ఇద్దరు పిల్లలను రెడ్డి సంఘం సభ్యులు గోపాలరావుపేట ఆల్ ఫోర్స్ పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఒంటెల వెంకట రమణారెడ్డి, రెడ్డి సంఘాల నాయకులు సమ్మిరెడ్డి, దేవ భాస్కర్ రెడ్డి , ఉమ్మెత్తల రవీందర్ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి ,కర్ర అశోక్ రెడ్డి, ఊటుకూరి అనిల్ రెడ్డి ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి ,కనకయ్య లతోపాటుగా పలువురు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలను అందించిన ప్రసన్నారెడ్డి..

.రామడుగు, ప్రభాతవార్త :



మండలం లోని గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన కొండ గంగా సత్యం దంపతులు నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశం చేసిన సందర్భంగా కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నవెంకటరామరెడ్డి హాజరై నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా సత్యప్రసన్నా రెడ్డి మాట్లాడుతూ పేదలు ఇండ్లు కట్టుకోవడమనేది ఒక కల అట్టి కలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చినందులకు పేదల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ నేరెళ్ల కవిత రాజు పాల్గొన్నారు..

## రూపా దేవి వర్ధంతి సందర్భంగా పండ్ల పంపిణీ

మల్యాల/ ప్రభాతవార్త



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూప దేవి రెండవ వర్ధంతి సందర్భంగా శనివారం మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నివాళులర్పించిన అనంతరం అనాధాశ్రమ, వృద్ధాశ్రమం లలో పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమంలో సర్పంచులు విజయ్, శ్రీనివాస్ , మల్యాల ఉప సర్పంచ్ వినయ్, ముత్యం రెడ్డి, నాయకులు మ్యాక లక్ష్మణ్,బండి రవి,నేరెళ్ల సతీష్ రెడ్డి, గుర్రం శ్రీకాంత్, కోరే వెంకటేశం, దిండు ప్రవీణ్, కొండబత్తిని అనిల్, మారుతి ,ద త్తు, ఆజార్ పాల్గొన్నారు,

## మల్యాలలో డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల తనిఖీలు

మల్యాల/ ప్రభాతవార్త



ప్రజా భద్రత శాంతిభద్రతల పరిరక్షణకై మల్యాల ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో శనివారం మండలంలో జనసంచారం కలిగిన పలు ప్రాంతాల్లో బాంబ్ డిటెక్షన్ , డాగ్ స్క్వాడ్ తో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగా నిషేధిత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం సరఫరా పై పలు దుకాణాలలో మెరుపు దాడులు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రజలకు భద్రత, శాంతి భద్రతల పరిరక్షణతోపాటు, మత్తు మాదక ద్రవ్యాల నిర్మూలనకై తనిఖీలు చేపట్టినట్లు, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రజల పోలీసులకు సహకరించాలని, వీటిని వినియోగం రవాణాపై నిర్భయంగా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్ఐ సందీప్ కోరారు, ఆయనతోపాటు హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, బాంబ్ డిటెక్షన్, డాగ్ స్క్వాడ్ పోలీసులు పాల్గొన్నారు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి, రైతన్నలకు శాపం



గంగాధర,ప్రభాత వార్త :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో అన్నదాతల పరిస్థితి ఆగమాగం అయిందని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం మధుర నగర్ లో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుంకే రవి శంకర్ మాట్లాడుతూ... రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలపై నిరసనలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఇటీవల కేంద్రం కేటాయించిన కోటా మేరకే పంటలను కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. ఎన్నికల ముందు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చడం రైతులను మోసం చేయడమేనని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతే కేంద్రబిందువుగా పాలన సాగిందని, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి పథకాలతో తెలంగాణ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని చెప్పారు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతుబంధు సక్రమంగా అమలు కాకపోవడం, రైతు బీమా నిలిచిపోవడం, రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం, ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ రైతులను దిక్కులేనివారిగా మార్చారని విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను మోసం చేసే ప్రభుత్వాలను ప్రజలు క్షమించరని అన్నారు. రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హెచ్చరించారు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## చొప్పదండి వార్త





## రూపాదేవి వర్ధంతి.. అన్నదానం

చొప్పదండి,ప్రభాతవార్త:



శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం సతీమణి కీ. శే మేడిపల్లి రూపాదేవి రెండవ వర్ధంతి పురస్కరించుకొని శనివారం చొప్పదండి నియోజకవర్గ కేంద్రం లో కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ల ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టె సునీత అశోక్, కసుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, ఒలుగోతుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మునిగాల సుధాకర్, గుర్రం రమేష్, వొళ్ళాల కృష్ణహరి, కొలపురి శ్రీకాంత్, కళ్యాడపు శ్రీనివాస్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, సింహాచలం ప్రభాకరా చార్యులు, సత్తు శ్రీనివాస్, మహేషుని మల్లేశం, చాంద్ పాషా, రాములు, ఖాజా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఆత్మ హత్య

చొప్పదండి,ప్రభాతవార్త:



మంగళపల్లి గ్రామానికి చెందిన ఏనుగు లక్ష్మి (65) కిడ్నీ లోని రాళ్లు, షుగర్ బీపీ వ్యాధితో గత కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నది. కిడ్నీలో రాళ్ల నొప్పి భరించలేక శనివారం ఉదయం ఇంట్లో ఎవరి లేని సమయం చూసి పురుగుల మందు తాగి కొట్టుకొనుచుండగా లక్ష్మి కుమారుడు చంద్రశేఖర్ చూసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో మరణించారు. ఇట్టి విషయంపై తన కుమారుడు ఏనుగు చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రూపాదేవికి నియోజకవర్గ ప్రజల నివాళులు



చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి మేడిపల్లి రూపాదేవి రెండవ వర్ధంతి పురస్కరించుకొని శనివారం చొప్పదండి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపాదేవి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చొప్పదండి నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో పార్టీ నేతలు, ప్రజలు రూపాదేవికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయం ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టె సునీత అశోక్, కసుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, ఒలుగోతుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మునిగాల సుధాకర్, సత్తు శ్రీనివాస్, ఒల్లాల కృష్ణహరి, మహేషుని మల్లేశం, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, కొలపురి శ్రీకాంత్, కళ్యాణపు శ్రీనివాస్, చాంద్ పాషా, రాములు, ఖాజా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది

మాజీ జెడ్పి చైర్ పర్సన్ అరుణ

సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై

తీవ్ర విమర్శలు చేసిన బిఆర్ఎస్ నాయకులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని మాజీ జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు వేములవాడ పట్టణంలో నీ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు నివాసంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం వారిపైనే కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసి, రైతుబంధు, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు వంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేశామని గుర్తు చేశారు. కల్లాల్లో పోసిన వడ్లను, తడిసిన ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. యూరియా కోసం రైతులను యాప్‌లకు పరిమితం చేసి, గంటల తరబడి క్యూలలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని ఆరోపించారు. రైతులకు ఇస్తామని చెప్పిన బోనస్, రైతుబంధు, ఆరు గ్యారెంటీల పరిస్థితి ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం మానేసి, ప్రస్తుతం



రైతులకు నీరు అందించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, సాగునీటి కొరత, ఎరువుల సమస్యలు, పంట కొనుగోళ్లలో జాప్యంతో రైతాంగం ఇబ్బందులు పడుతోందని అన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రైతుల సమస్యలపై స్పందించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల గోసలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశామని పేర్కొన్న నాయకులు, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రైతు సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ అరుణా రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, ప్యాక్స్ చైర్మన్ లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, సింగిల్ విండో వైస్ చైర్మన్ లు మానుపాటి భూమిరెడ్డి, కాశ వేణి మహేష్, సీనియర్ నాయకులు గడ్డం హన్మండ్లు, అజిత్ రావు, రవి కుమార్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, గోసుకుల రవి, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలి మహేశ్, మారం కుమార్, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, మండల నాయకులు, అన్ని మండలాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.

# పట్టణాభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పన

వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

సెంట్రల్ లైటింగ్ పనులను కమిషనర్‌తో కలిసి పరిశీలన

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే రహదారుల ఆధునీకరణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. పట్టణ బైపాస్ రోడ్డులో చేపడుతున్న సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనుల పురోగతిని, మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బైపాస్ రోడ్డు పొడవునా జరుగుతున్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వైరింగ్ పనులను వారు దగ్గరుండి వీక్షించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడా నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా, అత్యాధునిక సాంకేతికతతో, నిర్ణీత గడువులోగా పనులన్నీ ముగించి వెలుతురును అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. బైపాస్ రోడ్డులో సెంటర్ లైటింగ్ అందుబాటులోకి వస్తే చీకటి కారణంగా జరిగే రహదారి ప్రమాదాలు పూర్తిగా తగ్గుముఖం పడతాయని, వాహనదారులకు మెరుగైన వెలుతురు లభించి ప్రయాణం ఎంతో సురక్షితంగా మారుతుందని తెలిపారు. పట్టణ ప్రజలతో పాటు వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ అన్నారు

## విద్యతో వ్యాపారం చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

వేములవాడ, ప్రభాతవార్త:

విద్యతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. శనివారం వేములవాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పుస్తకాల వ్యాపారం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేసి, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజులు నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కదరి శివ, నాయకులు శివాజీ, రాము, భరత్, అభినయ్, అఖిల్, ప్రణయ్ తదితరులున్నారు.




## హైదరాబాద్‌లోని రోడ్డుకు ట్రంప్ పేరు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని అమెరికన్ కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ పేరు పెట్టే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని




బస్టాండ్ సమీపంలో ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ లోని అమెరికన్ కాన్సులేట్ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెడుతూ డొనాల్డ్ ట్రంప్ అవెన్యూగా నామకరణం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత దుర్మార్గమైనదని, దీనిని సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.సావనపల్లి వెంకటస్వామి, బొంకురి శంకర్, బొంకురి అశోక్, కుక్క రమణయ్య పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## మండలాభివృద్ధికి రూ. 80 లక్షల నిధులు

కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సత్యం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రూ. 80 లక్షలు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానక సత్యం తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..మండల కేంద్రంలోని ఐకెపి గోదాం నిర్మాణం కోసం రూ.30 లక్షల తో పాటు మరిమడ్ల గ్రామంలో ఐకెపి గోదాం నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మంగళ పల్లి గ్రామంలో భారతమాత మహిళా స్వశక్తి సంఘా భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, ఎగ్లాస్పూర్ గ్రామంలోని ఇందిరా మహిళ స్వశక్తి సంఘ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే మండల అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధి కోసం నిధులు మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ లకు మానుక సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపిక

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



మండలంలోని మరిమడ్ల గ్రామంలో పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కడకుంట్ల సిద్ధార్థ అనే విద్యార్థి బాసర ట్రిపుల్ ఐటీ ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామస్తులు కుమ్మరి దిలీప్, బొల్లం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వేములవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా బచ్చు వంశీకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా బచ్చు వంశీకృష్ణ నియమితులయ్యారు. వేములవాడలోని మున్నూరు కాపు భవనంలో లయన్స్ క్లబ్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ లయన్ అనంతుల శివ ప్రసాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా బచ్చు వంశీకృష్ణను ప్రకటించారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా కొమ్మ నటరాజ్, కోశాధికారిగా డాక్టర్ వినయ్‌లను నియమించినట్లు తెలిపారు. వీరితోపాటు 14 మంది డైరెక్టర్లను సైతం నియమిస్తూ ప్రకటించారు. నూతనంగా నియమితులైన వారితో ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అధ్యక్షునిగా ఎన్నికైన బచ్చు వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు డాక్టర్ చీకటి సంతోష్ కుమార్, తీగల వెంకటేశ్వర రావు, రాపల్లి శ్రీధర్, మారం కుమార్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, నగుబోతు రవీందర్, రాజేందర్, మోటూరి శ్రీనివాస్, జమీల్ అహ్మద్ తదితరులున్నారు.

# ప్రభుత్వం రైతులకు మొండి చేయి చూపెడుతుంది

ధర్మపురి,ప్రభాతవార్త



రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొండి చేయి చూపెడుతుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ధర్మపురి పట్టణంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం ఆయన పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక హామీ నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. మొదటగా 33 రకాల పంటలకు బోనాసిస్తామని ప్రకటించి, ప్రస్తుతం 7 రకాల పంటలకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మయూరి రాజేష్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, బిఆర్ఎస్ మండల కన్వీనర్ బండారి రంజిత్, బిఆర్ఎస్ నాయకులు రామచందర్ గౌడ్, మహేష్, సింహాచలం,జగన్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ బీర్పూర్ పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతనంగా అడ్మిషన్లు పొందిన 20 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో, సరస్వతి దేవి చిత్రపటానికి పూజారి గంధం రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేసి అక్షర శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి సిరూప నాగభూషణం మాట్లాడుతూ, నేడు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను, అన్ని రకాల సౌకర్యాలను అందిస్తున్నాయని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, బ్యాగులు, వర్క్ బుక్కులు, మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు, డిజిటల్ ప్రొజెక్టర్ల ద్వారా పాఠాలను సులభంగా బోధిస్తోందని వివరించారు. గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్ కూడా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోని క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎ. జితేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, యశోద రమేష్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బాణావత్ స్వరూప, షేక్ రజియా, కందుకూరి లలిత, గంగిపల్లి మోనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## వివాదాలను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలి

ధర్మపురి,ప్రభాతవార్త:



ఏవైనా గొడవలు,వివాదాలు ఉంటే పట్టుదలకు వెళ్లకుండా రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యేగి జానకి అన్నారు. ధర్మపురి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 67 క్రిమినల్ కేసులు, 562 పెట్టి కేసులను పరిష్కరించారు. సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గమని సూచించారు. ఆవేశాలతో సమయం, ఖర్చులు వృధా అవుతాయని, వివాదాలు చోటు చేసుకున్నప్పుడు సంయమనం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి, వివిధ మండల్లాలఎస్ఐ లు మహేష్, ఉదయ్ కుమార్, రవీందర్, ఏ జి పి ఇమ్మడి శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఒంటిపూట బడులు నిర్వహించాలి

-ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున, ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే ఒంటిపూట బడులు నిర్వహించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యూ) జిల్లా అధ్యక్షుడు బైరం హరికిరణ్, ప్రధాన కార్యదర్శి పాలేపు శివరామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. శనివారం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో 40 నుండి 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడం ఆందోళన కలిగించే విషయమని వారు పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు ఈత వనం దగ్ధం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలోని చెదలుకుంట సమీపంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని ఈత,తాటి చెట్లు కాలిపోయాయి. చెట్లకు మంటలు అంటుకున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బాల గౌడ్, ఉప సర్పంచ్ కొమురయ్యలు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దాంతో ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. సుమారు రూ.2 లక్షల వరకు గీత కార్మికులు నష్టపోయారని, ప్రభుత్వం సదరు బాధితులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సర్పంచ్ బాలగౌడ్ కోరారు.

## వెనుకబడిన విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళికలు

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండలంలోని పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులను అభ్యున్నతి దిశగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని ఎంఈఓ రమేష్ అన్నారు శనివారం నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరంలో ఎఫ్ఎల్ఎన్‌లో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడంలో ఉపాధ్యాయుల కృషి కీలకమని అన్నారు. 2026-27లోనూ అదే స్ఫూర్తితో నాణ్యమైన విద్యాబోధన అందించాలని కోరారు. ప్రతి పాఠశాలకు లక్ష్యాలు నిర్దేశించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదుతో పాటు బోధనోపకరణాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన హెచ్ఎం శ్రీనివాస్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు.




# ధర్మపురి వార్త

## గంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో మంజూరైన గంట్యాల రవి. సత్తమ్మ గార్ల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రాయిల్ల శ్రీనివాస్ ఉప సర్పంచ్ గుర్రం తిరుపతి ,బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ గృహప్రవేశం పాల్గొనడం జరిగింది. గంగాపూర్ లోనే కాకుండా బుగ్గారం మండల అన్ని గ్రామాల్లో ఉన్న అర్హులైన వారందరికీ రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడానికి తనవంతు కృషి చేస్తున్నాని తెలిపారు. రాబోయే రోజుల్లో బుగ్గారం మండలంలో గుడిసెలు లేని మండలం గా తీర్చి దిద్దుతామని నర్సా గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రెంటం శ్రీదర్, సీనియర్ నాయకులు అడ్డగట్ట సుభాస్, మామిడాల శ్రీకాంత్, శ్రీనివాస్, ఒరుపుల లచ్చన, సంభరాశి ప్రకాష్, సిరవేణి పెద్ద నరుసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

ఎండపల్లి ప్రభాతవార్త:




ధర్మారం మండల కేంద్రంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సూర్యోదయం నుండి సూర్యా అస్తమయం వరకు చేసే కార్యక్రమం డాన్ టు డెస్క్ 2026 ) లో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బంక మామిడి రాజేందర్, ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు, స్థానిక అయ్యప్ప గోశాలలో పశువులకు పశుదాన సమర్పించినారు, అనంతరము స్థానిక ప్రయాణ ప్రాంగణంలో ఎమర్జెన్సీ ఫోన్ నెంబర్స్ స్టిక్కర్స్, మొక్కలు నాటడం చేపట్టినారు. స్థానిక స్కూల్లో ఎమర్జెన్ సీ కిట్టు సమర్పణ ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం సత్యనారాయణ, గేస్ట్ ఆఫ్ హానర్ పబ్బా అరుణ రీజియన్ చైర్ పర్సన్ సూర గీత, రీజియన్ సెక్రెటరీ మాడిశెట్టి ఉమాదేవి వాసవి క్లబ్ అధ్యక్షులు యాంసాని రమేష్,ప్రధాన కార్యదర్శి ఈగ ప్రసాద్, జోన్ చైర్మన్ బీ రామ్మోహన్ మాజీ అధ్యక్షులు ఎలగందుల అశోక్, కొల్లూరు కిషోర్ మల్యాల శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, గుంత సతీష్, మల్యాల శివ, ముక్తా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

చందుర్తి / ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో అంబేద్కర్ మాల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ప్రదీప్, యాస లచ్చయ్య అధ్యక్షుడిగా కిషోర్, ఉపాధ్యక్షుడిగా యాస వేణు, కోశాధికారిగా యాస శివయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఇక్కడ అంబేద్కర్ మాల సంఘం సభ్యులు ఉన్నారు.



# యాప్ ఆధారిత యూరియా సరఫరాలో పెద్దపల్లి జిల్లా ముందంజ

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు
- కలెక్టరేట్ లో యూరియా బుకింగ్ యాప్‌పై డీలర్లు ,వ్యవసాయ అధికారులకు శిక్షణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:





యాప్ ఆధారిత యూరియా సరఫరాలో పెద్దపల్లి జిల్లా ముందంజలో ఉందని ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి లతో కలిసి యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై ఎరువుల డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలో యూరియా కొరతకు తావులేదని, యూరియా బుకింగ్ యాప్ ను సమర్థవంతంగా వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, రైతులు యూరియా కొనుగోలులో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో పెద్దపల్లి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ ను రబీ పంట కాలంలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. గత రబీ సీజన్ లో జిల్లాలో 4 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు చెప్పారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ను పొందాలంటే రైతులు బిపిటి, హెచఎంటి సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్ 44, 1638, 7715 అనే 7 సన్నా వరి రకాలనే సాగు చేయాలని సూచించారు. జూన్ 30 నుంచి రైతు భరోసా ఖరీఫ్ నిధులు విడుదల కానున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గత రబీలో 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం జరిగిందని, ఈ ఏడాది ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో 26 వేల మెట్రిక్ టన్నుల అవసరం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, వారం రోజుల్లో మరో 4 వేల మెట్రిక్ టన్నులు రైల్వే ద్వారా చేరనున్నాయని, అదనంగా ఆరఎఫ్ సిఎల్ నుంచి మరో 2 వేల మెట్రిక్ టన్నుల సరఫరా అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ పాస్ యంత్రాల ద్వారానే విక్రయాలు జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం

**-డ్రగ్స్ రహిత కరీంనగర్ లక్ష్యంగా సమష్టిగా కృషి చేద్దాం**

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నార్కోటిక్ కోఆర్డినేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నియంత్రణ సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. యువతను మత్తు బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాగా కరీంనగర్‌ను తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా యువతను సరైన మార్గంలో నడిపించవచ్చని పేర్కొన్న ఆమె, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, ఈ నెల 26న నిర్వహించే అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో విద్యార్థులకు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు, గ్రామ సభల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నామని, అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి విద్యార్థులతో పోస్టర్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం, విద్యాసంస్థలను సందర్శించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 26న ర్యాలీలు, గ్రామ సభలు, డ్రగ్ కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో పాన్ షాపులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డీసీపీఓ) పర్వీన్ మాట్లాడుతూ, "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుంచి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు షర్మిల, జల కుమారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్ పోలీస్, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రతే పోలీసు లక్ష్యం

- విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి
- హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం పటిష్టంగా అమలు చేయాలి
- ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ప్రజా భద్రతే పోలీసు లక్ష్యమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ శాఖలో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, ప్రజలకు వేగవంతమైన పారదర్శకమైన పోలీసింగ్ అందించ్నడ , ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షి ంచేందు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, శనివారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల పురోగతి, విచారణ విధానం, నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ అశోక్ కుమార్ క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతను పెంచాలని, ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో విచారించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, రికార్డులు, సిబ్బంది విధుల కేటాయింపు తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, ట్రాఫిక్ చలానాలు, రోడ్డు భద్రతా కార్యక్రమాల అమలును పరిశీలించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, వాహనాల పార్కింగ్ విధానం, ట్రాఫిక్ నియంత్రణ కోసం వినియోగిస్తున్న పరికరాల సామగ్రి పనితీరును తనిఖీ చేశారు. జిల్లాలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపడుతున్న ఆర్వీ ఆరాయ్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రజా సంఘాల సహకారంతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్, ఎస్.ఐ లు సదకర్, కుమారస్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక రవాణాపై ఆగ్రహం

- భూగర్భ జలాలు అడుగంటి ప్రమాదం
- అతివేగంతో నడుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్లు
- మామిడిపల్లి, కనగర్తి గ్రామాలలో అడ్డుకున్న రైతులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ఇసుక రవాణాపై రైతులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టారితినా ఇసుకతవ్వకాలు, తరలింపుతో భూగర్భ జలాలు అడగండి తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని రైతులు స్థానికులు ఇసుక స్టాప్లను అడ్డుకున్న ఘటన కోనరావుపేట మండలం కనగర్తి, మామిడిపల్లి గ్రామాలలో శనివారం చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామాలను అనుకోని ఉన్న మూలవాగు నుండి అనుమతితో తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు అతివేగం, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ప్రమాదాలకు దారితీస్తున్నాయని మండిపడ్డారు. రెవెన్యూ అధికారులు అనుమతి ఇచ్చినప్పటికీ ట్రాక్టర్ డ్రైవర్లు నిరక్ష్యం వహిస్తున్నారని, అంతేకాకుండా ఇష్టము వచ్చిన చోట ఇసుకను తీస్తున్నరని ఆరోపించారు. అధికారులు పలు సూచనలు చేసిన ట్రాక్టర్ యజమానులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మామిడిపల్లి గ్రామంలో మంచినీళ్ల బావి సమీపంలో ఇసుకను పెద్ద ఎత్తున తోడేయడం ద్వారా భూగర్భజలాలు అడుగంటి పోవడంతో పాటు వర్షకాలంలో కోతకు గురయ్యే ప్రమాదం నెలకొన్నదని రైతులు వాపోయారు. పలు చోట్ల వ్యవసాయానికి సాగునీరందించే పైపులైన్లు ధ్వంసం అవుతున్నాయని తెలిపారు. ఇదంతా ట్రాక్టర్ యజమానుల నిరక్ష్యమ్మే కారణామని పేర్కొన్నారు. అలాగే కనగర్తి గ్రామంలో మితిమీరిన వేగంతో ట్రాక్టర్లను నడపడం ద్వారా దుమ్ము, ధూళి ఇండ్లలో చొరబడి ఇబ్బంది కలుగుతుందని వాపోయారు. అంతేకాకుండా సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ నడుపుతున్నారని, నెంబర్ ప్లేట్ లేని వాటికి సైతం అధికారులు అనుమతి ఇస్తున్నారని గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు చొరవ చూపి నిరక్ష్యం వహిస్తున్న ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు, గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.





# కుర్నవల్లి పాఠశాలలో ఆకట్టుకున్న యోగ

## కార్పొరేట్ స్థాయిలో మ్యాట్లు యూనిఫార్మ్..

తల్లాడ జూన్ 20: ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని ఒకరోజు ముందే కుర్నవల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది పాఠశాల హెచ్ఎం జై ఝాన్సీ రాణి పాఠశాల పరిసరాలను కార్పొరేట్ స్థాయి పరిధిలో యోగాలో పాల్గొని





విద్యార్థిని విద్యార్థులకు గ్రీన్ యోగా మ్యాట్లు సమకూర్చడంలో ఆదర్శంగా నిలిచారు పాఠశాలలో ఎన్నో ఏళ్ల నుండి పూర్వ విద్యార్థులు సమకూర్చిన నిధులతో యోగా యొక్క విశిష్టతను పిల్లలకు అందించడం ద్వారా యోగ యొక్క గుర్తింపును గ్రామీణ ప్రాంతాల్లో కూడా తీసుకురావాలని ఏకైక లక్ష్యంతో యోగా టీచర్ స్వర్ణలత పర్యవేక్షణలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి సన్మానించడం జరిగింది ప్రాథమిక దశనుండే యోగ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ చదువుతోపాటు వ్యాయాయంలో కూడా ఆత్మను సమతుల్యం చేసే గొప్ప జీవన విధానంగా ఆదివారం సెలవు కావడంతో శనివారం నాడే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మారుమూల గ్రామంలో యోగ పై అవగాహన కల్పించిన హెచ్ఎం కు పాఠశాల సిబ్బందికి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు తమ వంతు పూర్తి సహకారాన్ని పోలీసులకు అందించాలని మల్యాల ఎస్, ఐ సందీప్ అన్నారు, శనివారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రధానంగా నిషేధిత గంజాయి, డ్రగ్స్ వలన సమాజంలో యువత ఆరోగ్యం క్షీణించిపోతుందని, ఆరోగ్యకరమైన సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు , చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, అంతేకాకుండా ప్రజల శాంతి భద్రతకు భంగం కలిగించే ఆసాంఘిక శక్తులపై, అల్లరి మూకల పై ఉక్కు పాదం మోపుతామని, ప్రజలకు భద్రత అందించడమే తమ ధ్యేయమని ఎస్సై సందీప్ తెలిపారు, జూదం, దొంగతనాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ఇందుకోసం ప్రత్యేకించి పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు, ప్రజలు దొంగతనాలు మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు,

## కుర్నవల్లి సబ్ స్టేషన్ లో విద్యుత్ పనులపై విజిలెన్స్ విచారణ

తల్లాడ జూన్ 20: ప్రభాతవార్త

కుర్నవల్లి సబ్ స్టేషన్ పరిధిలోని చేపడుతున్న పనులపై విజిలెన్స్ అధికారులు శనివారం విచారణ చేపట్టారు సబ్ స్టేషన్ లో పనిచేసే లైన్మెన్ తో పాటు అక్కడ జరుగుతున్న పనులపై విజిలెన్స్ ఎస్సై లవ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వెళ్లి పనులను పరిశీలించడంతోపాటు రైతుల నుండి వివరాలు సేకరించినట్లు తెలిసింది

## తల్లాడ ఎంపీ ఓ కి ఎంపీడీవోగా పదోన్నతి

తల్లాడ జూన్ 20: ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న కొండపల్లి శ్రీదేవికి ఎంపీడీవోగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి బదిలీ అయ్యారు వారం రోజుల క్రితం పదోన్నతులు రాగా శ్రీదేవి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయించగా అక్కడి కలెక్టర్ శ్రీదేవికి టేకులపల్లి మండలం ఎంపీడీవో గా పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిసింది ఈ మేరకు శనివారం మండల పరిషత్ సిబ్బంది ముగ్గురు ఆమెకు రక్షణగా వెళ్లి జాయిన్ చేసి వచ్చినట్లు తెలిసింది గత ఎనిమిది సంవత్సరాల నుండి ఎంపీ ఓ గాని ఉంటూ రఘునాథ్ పాలెం ముదిగొండ ఖమ్మం రూరల్ వైరా మండలాలకు కూడా ఆమె ఎంపీ ఓ ఎంపీడీవోగా విధులు నిర్వహించారు విధి నిర్వహణలో ఆమె మంచి అధికారి గా గుర్తింపు పొందారు

## ఐలయ్య పై ప్రతిపక్షాల నిందలు మానుకోవాలి

రాజాపేట జూన్ 20 ప్రభాతవార్త

ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు నిందలు మోపుతున్నారని రాజపేట మండల కాంగ్రెస్ నాయకులు, పారుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడు. ఆలేరును సస్యశ్యామలంగా దిద్దుతున్న ఐలన్నను చూసి ప్రజల ఆధారణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని అన్ని అబద్ధాల మాటలతో నిడంబరమైన పదాలు ఓర్వలేక బదనాం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి ఐలన్నను లక్ష మెజార్టీతో గెలిపించడం ఖాయమని, ఐలన్న మంత్రి కావడం ఖాయం అని అన్నారు ఇలాంటి అబాండరాలు మళ్లీ ఒకసారి మీద వేస్తే పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి బుద్ధి చెప్పిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లిన విద్యార్థి గల్లంతు





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఈత కొట్టేందుకు వెళ్లిన ఓ విద్యార్థి బావిలో గల్లంతైన సంఘటన శనివారం కలకలం రేపింది. చింత రమేష్- అమల దంపతుల కుమారుడు వరుణ్ తేజ్ (15) చెరువుకట్ట సమీపంలో ఉన్న బావిలో ఈత కొట్టేందుకు తన ఐదుగురు స్నేహితులతో కలిసి వెళ్లాడని, ప్రమాదవశాత్తు వరుణ్‌తేజ్ బావిలో గల్లంతయ్యాడన్నారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గల్లంతైన విద్యార్థికోసం గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు నిర్వహించారు. చేతికి అందివచ్చిన కుమారుడు బావిలో ఈతకోసం వెళ్లి గల్లంతుకావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 1831కేసుల పరిష్కారం

జనగామ టౌన్, జూన్ 20 ప్రభాతవార్త :



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జనగామ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ అధ్యక్షత వహించారు. కక్షిదారులందరూ సామరస్యపూర్వకంగా, స్నేహపూర్వక వాతావరణంలో తమ వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గం" అని పేర్కొన్నారు. లోక్‌అదాలత్ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో కేసులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ జాతీయ లోక్‌అదాలత్ నిర్వహణకోసం మొత్తం ఐదు బెంచ్‌లను ఏర్పాటుచేశారు. సెంట్రల్ బ్యాంక్‌కు సంబంధించిన ప్రీ లిటిగేషన్ కేసుతో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొత్తం 671 ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరించి రూ.17,46,425 విలువైన అవార్డులు జారీచేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 1,160సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించి రూ.1,00,31,050 మొత్తాన్ని అవార్డుల రూపంలో మంజూరు చేశారు. మొత్తంగా 1,831కేసులు పరిష్కారమై రూ.1,17,77,475 విలువైన అవార్డులతో జాతీయ లోక్‌అదాలత్ విజయవంతంగా ముగిసింది. తమకేసులు పరిష్కారమవడంతో కక్షిదారులు ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి.శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి సందీప్, డీసీపీ రాజమహేంద్రనాయక్, జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండ దయాకర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్

మల్యాల/ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ జి. రాజగౌడ్ శనివారం కుటుంబ సమేతంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న అదనపు కలెక్టర్‌కు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ స్థానాచారి కపిందర్ వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి ఆశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించారు. సుపేరెండేంట్ సునీల్ శాలువ కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి



నర్మెట, జూన్ 20 ప్రభాతవార్త :

బడి ఈడు పిల్లలనుప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సర్పంచ్ లింగాల హైమారమేష్ అన్నారు. శనివారం బడిబాటలో ఆమె ఉపాధ్యాయు లతో కలిసి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డుసభ్యుడు గుండెటి రామచందర్, గొల్లపల్లి రాజు తమ పిల్లలను ప్రవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇనుగాలరాజిరెడ్డి, వార్డు సభ్యులు, లింగాలరమేష్, హెచ్ఎం బండారి యాకయ్య, దయాసాగర్, గొల్లపల్లి రాజు, అంగన్వాడి టీచర్, రాధిక, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు బలోపేతానికి ప్రధానమంత్రి తీసుకుంటున్న చర్యలు దేశాభివృద్ధికి ఎంతో కీలకం

సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి

రామగిరి ప్రభాతవార్త



యువత భవిష్యత్ బలోపేతానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న చర్యలు దేశ అభివృద్ధికి ఎంతో కీలకమని సుందరం ఫౌండేషన్ ఫౌండర్, స్టార్ట్ అప్ ఎం ఎస్ ఎం ఈ కంపెనీ యజమాని బోనాల వెంకటస్వామి పటేల్ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఆర్టీసీ కళాభవన్లో వికసిత్ భారత్ 2047 సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మరియు రాష్ట్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన బోనాల వెంకటస్వామి పటేల్ హాజరై సదస్సులో మాట్లాడారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన గురించి మాట్లాడారు. ఈ ప్రధానమంత్రి వికసిద్భారత్ రోజ్గా యోజన లో భాగస్వాములు కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఒక సంస్థకు అసలైన సంపద డబ్బు కాదు మనుషులే అని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత కొరకు ఈ పథకం కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని నిరుద్యోగులకు సదా అవకాశమని ఆయన పేర్కొన్నారు. భద్రత ఉన్నచోట నమ్మకం ఏర్పడుతుందని నమ్మకం ఉన్నచోట అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే కుటుంబ సభ్యుల అభీష్ట మేరకు పి ఎం వి బి ఆర్ వై కింద రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని దీంతో నాకు తనకు లాభాలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. దేశ యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించడం, మరియు వికసిత్ భారత్ లక్ష్యంతో దూర దృష్టితో ప్రజాప్రయోజన ప్రవేశపెడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2047 నాటికి సంపన్న సమ్మిళిత శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించుకునే బాధ్యత మన యువతపై ఉందని వెంకటస్వామి పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఇలాంటి ప్రజాప్రయోజనాల కోసం ఉపయోగపడే పథకాల్లో మరియు అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభుత్వాలకు సలహాలు ఇస్తున్న అధికారులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరం లాంటిది

మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి

రామగిరి ప్రభాతవార్త



పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరం లాంటిదని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి అన్నారు. శనివారంరామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన నగునూరి లావణ్య – రాజమౌళి గౌడ్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా తీసుకుని ముందుకు సాగుతోందని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాలకు సొంతింటి ఆనందం కలిగిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయడంలో మంత్రి శ్రీధర్ బాబు పాత్ర విశేషమని కొనియాడారు. తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన మంత్రి శ్రీధర్ బాబు కు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, మోతుక్కూరి అవినాష్ గౌడ్, ఐఎన్టియుసి సెంట్రల్ నాయకులు మడ్డి రాజ్ కుమార్ గౌడ్ ,యూత్ నాయకులు ముక్కెర సంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక విద్యా పణాళికపై సమావేశం

మంథని ప్రభాతవార్త:



మంథని మండల వార్షిక విద్యా ప్రణాళిక గురించి మంథని మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దాసరి లక్షి ్మ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన దృష్ట్యా ఉపాధ్యాయులంతా ఆన్లైన్ ఆఫ్ లైన్ రిపోర్టుల విషయంలోనూ మరియు విద్యార్థుల ప్రగతిని మెరుగుపరిచే దిశగా ప్రయత్నం చేసి పెద్దపల్లి జిల్లాలో మంథని మండల స్థానాన్ని మరింత ముందుకు తెచ్చేలా కృషి చేయాలని కోరారు. పర్ఫార్మెన్స్ గ్రేడ్ ఇండికేటర్ల మదింపులో పెద్దపెల్లి జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించినందుకు గాను అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఇదే విధంగా కృషి చేసి మంచి ఫలితాలను సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ బాయ్స్, జి హెచ్ ఎస్, ఆరెంద పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్, జె.సురేష్ కుమార్, ఈదులపల్లి నరసింహారావు లు మాట్లాడుతూ తమ పాఠశాల సముదాలలో పనిచేసే ఉపాధ్యాయులంతా ఎఫ్ ఎల్ ఎన్ లోని అన్ని సామర్థ్యాలలో మంచి ఫలితాలు వచ్చేలాగా కృషి చేయాలని తద్వారా స్కూల్ కాంప్లెక్స్ యొక్క ర్యాంకింగ్ ను పెంచాలని కోరారు. జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ ప్రధానోపాధ్యాయురాలు సుమలత మాట్లాడుతూ గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఉపాధ్యాయులంతా తమ తమ పాఠశాలలో అద్భుతమైన ఫలితాలను సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా మంథని మండలంలోని మల్లెపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు ఎగ్గడి సురేష్ గత విద్యా సంవత్సరం పాఠశాల మొత్తం హాజరులో 90!! హాజరు సాధించినందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ గారు అందజేసిన ప్రశంసపత్రాన్ని ఎం ఈ వో స్కూల్ కాంప్లెక్స్ జానపద గేయాల చేతుల మీదుగా అందుకున్నారు. ఇట్టి అరుదైన ప్రశంసను అందుకున్నందుకు ఆయనను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు మల్లయ్య, సుప్రజ, రాధిక, స్వప్న, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళికలు

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులను అభ్యున్నతి దిశగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని ఎంఈఓ రమేష్ అన్నారు శనివారం నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత విద్యా సంవత్సరంలో ఎఫ్ఎల్ఎన్లో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడంలో ఉపాధ్యాయుల కృషి కీలకమని అన్నారు. 2026-27లోనూ అదే స్ఫూర్తితో నాణ్యమైన విద్యాబోధన అందించాలని కోరారు. ప్రతి పాఠశాలకు లక్ష్యాలు నిర్దేశించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదుతో పాటు బోధనోపకరణాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన హెచ్ఎం శ్రీనివాస్ను ఉపాధ్యాయులు సన్మానించారు.

# మత్స్య రంగం ద్వారా రైతులు మహిళా సంఘాలకు ఉపాధి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మత్స్య రంగం ద్వారా రైతులు మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం కల్పించే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో అక్రమ చేపల చెరువులు, ఫిష్ కేజీల ఏర్పాటు, ఉపాధి అవకాశాలపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎల్లంపల్లి జలాశయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే ఫిష్ కేజీల ఏర్పాటు జరగాలని, ఇందులో మహిళా సంఘాలు, రైతు సంఘాలను భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జలాశయ విస్తీర్ణంలో కేవలం 1 శాతం భూభాగాన్ని మాత్రమే ఫిష్ కేజీల ఏర్పాటుకు వినియోగించవచ్చని తెలిపారు. ఎల్లంపల్లి జలాశయంలో మొత్తం 120 ఫిష్ కేజీలను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ఒక్కో కేజీ పొడవు 7.5 మీటర్లు, లోతు 4 మీటర్లుగా ఉంటుందని, 12 కేజీలతో ఒక బ్యాటరీ చొప్పున మొత్తం 10 బ్యాటరీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కేజీల్లో బ్లాక్ కెలాథియా చేపల పెంపకం చేపట్టనున్నట్లు తెలిపారు. ఒక్కో బ్యాటరీ ఏర్పాటుకు వాకింగ్ ట్రాక్తో కలిపి సుమారు రూ.28 లక్షల వ్యయం అవుతుందని తెలిపారు. 6 నుంచి 7 నెలల్లో చేపలు 600 నుంచి 700 గ్రాముల బరువుకు పెరుగుతాయని, ఒక్కో కేజీ ద్వారా సుమారు రూ.30 వేల లాభం వచ్చే అవకాశం ఉందన్నారు. సింగరేణి జనరల్ మేనేజర్, జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కీర్తికాంత్, జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం రాజశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, టాస్క్ ఇన్చార్జ్ కౌసల్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బడిబాటతో విద్యార్థుల నమోదు పెంచండి

ఎంఈఓ రాజయ్య

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు బడిబాట కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని మండల విద్యాధికారి ఏ. రాజయ్య సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తక్కువ నమోదు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక దృష్టి సారించి ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరచాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల సహకారంతో నమోదు పెంపు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను ప్రజలకు వివరించి విద్యార్థులను ప్రభుత్వ బడుల వైపు ఆకర్షించాలని కోరారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. దివాకర్, ఎస్. రత్నాకర్ రెడ్డి, వి. కవిత, మండల రిసోర్స్ పర్సన్స్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, ఎంఐఎస్, సీసీఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టాస్క్,డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష ్యంతో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ, ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన అభ్యర్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించడంతో పాటు, ప్రముఖ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, 10వ తరగతి, ఇంటర్మీడియట్ , డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 28 సంవత్సరాల మధ్య ఉండాలని, ?ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూన్ 22, ఉదయం 10:00 గంటలకు టాస్క్ ప్రాంతీయ కేంద్రం, పెద్దపల్లి ఆర్టీసీ బస్టాండ్ బస్ డిపో ప్రాంగణం పక్కన హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9154909057, 9959892960 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జూన్ 24న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.శ్రీధర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జూన్ 24న పెద్దపల్లి ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎం.బి.బి.ఎస్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని,సివిల్ అసిస్టెంట్ సర్జన్ కి వేతనం రూపాయలు 52,351 ఉంటుందని ,ఇతర వివరాలకు 9492457809, 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్త్రీ నిధి రికవరీ పురోగతి సాధించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జూన్ నెలాఖరు నాటికి స్త్రీ నిధి రికవరీ, క్రెడిట్ లక్ష్యాల్లో గణనీయ పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన నిర్వహించిన స్త్రీ నిధి జిల్లా సమీక్షా సమావేశంలో రికవరీ, రుణాల పంపిణీ, డిజిటల్ సేవల వినియోగం, సుస్థిర జీవనోపాధులు, ఆర్థిక క్రమశిక్షణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. స్త్రీ నిధి రికవరీని 100 శాతానికి పెంచడంతో పాటు రుణాల పంపిణీని శత శాతం పూర్తి చేసే దిశగా అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో స్త్రీ నిధి రుణ చెల్లింపులు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగాలని, అన్ని రికవరీలు మన స్త్రీ నిధి యాప్ ద్వారానే బదిలీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లావాదేవీలలో పారదర్శకత, వేగవంతమైన అడ్జస్ట్‌మెంట్, సమగ్ర సమాచార నిర్వహణ కోసం అన్ని స్థాయిలలో యాప్ వినియోగాన్ని మరింత విస్తరించాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే వీఓఏల అంశంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని స్వయం సహాయక సంఘాలపై అవసరమైతే రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. రికవరీతో పాటు ఇతర విధుల నిర్వహణలో స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బందికి అన్ని స్థాయిలలో పూర్తి సహకారం అందించాలని, విధుల నిర్వహణకు ఆటంకం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జూన్ నెలాఖరు నాటికి జిల్లా రికవరీని 70 శాతానికి పెంచాలని, క్రెడిట్ లక్ష్యాన్ని కనీసం 30 శాతానికి చేరేలా కృషి చేయాలని ఆదేశించారు. జీవనోపాధి రుణాల మంజూరును పెంచడంతో పాటు జీరో రికవరీ సంఘాల సంఖ్యను సున్నాకు తీసుకురావాలని సూచించారు. జూలపల్లి, ఎలిగేడు, పాలకుర్తి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్, పెద్దపల్లి మండలాల్లో రికవరీ పనితీరు మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ కాళిందిని, ఏడీఆర్‌డీఓ రవీందర్, స్త్రీ నిధి ఆరఎం ఆర్ దుర్గా ప్రసాద్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి శోభా, కోశాధికారి జీ స్వప్న, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, వివిధ శాఖల అధికారులు, సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి సిబ్బంది, జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణేష్ యువసేన స్వచ్ఛంద సేవానిధి ఆర్థికసాయం

గార్ల, జూన్20, ప్రభాతవార్త:



మండల కేంద్రం పుట్టకోట బజారులో గత రాత్రి కురిసిన అకాల వర్షం, భీకర గాలి దుమారానికి బాదం రాము ఇంటి పైకప్పు పూర్తిగా లేచిపోవడంతో సమాచారం తెలుసుకున్న గణేష్ యువసేన స్వచ్ఛంద సేవానిధి తరుపున బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కట్టా రమేష్, రాకేష్, అగర్వాల్, ఉపేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్కూల్, కాలేజ్ బస్ డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో డీ టి ఓ సన్మానం

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ఆర్ టి ఓ కార్యాలయంలో మంగళవారం జిల్లా రవాణా అధికారి డి టి ఓ ని జిల్లా స్కూల్ !! కాలేజ్ బస్ డ్రైవర్ల యూనియన్ సభ్యులు సన్మానించారు. యూనియన్ తరపున జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి, టౌన్ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు, టౌన్ ఉపాధ్యక్షులు, క్యాషియర్ మరియు బాడీ మెంబర్లు కలిసి డి టి ఓ ని కలిశారు. ఈ సందర్భంగా పూలమాలతో సన్మానించి, డ్రైవర్ల సమస్యలపై చర్చించారు. స్కూల్, కాలేజ్ బస్సుల అనుమతులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, డ్రైవర్ల భద్రత తదితర అంశాలపై యూనియన్ ప్రతినిధులు డి టి ఓ తో మాట్లాడినట్లు తెలిసింది. డి టీ ఓ డ్రైవర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తా

### -మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీరామ్ చక్రవర్తికి ఘన సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మున్నూరు కాపు కుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ని జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిట్ల రవీందర్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీరామ్ చక్రవర్తిని సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం టౌన్ అధ్యక్షులు చి ట్ల రవీందర్, ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జున్ ఉపాధ్యక్షులు అయ్యోరిసుధాకర్, వడ్నాల మహేష్, తీగల సూర్యప్రసాద్, సంయుక్త కార్యదర్శి గుగ్గిళ్ళ శేఖర్, ములాసపు ప్రభాకర్, ఏనుగుల రాజేందర్, కార్యదర్శి జంగిలి గోపి, న్యాయ సలహాదారులు పుప్పాల అశోక్, ముఖ్య సలహాదారులు మాజీ జిల్లా అధ్యక్షులు మున్నూరు కాపు సంఘంబాదినేని రాజేందర్, పిట్ట ధర్మరాజు, సిద్ధి దశరథం, కూతురి శేఖర్, కొలగాని రెడ్డి, కొలగాని శ్రీను, కార్యవర్గ సభ్యులు గోలి మల్లారెడ్డి, భారతపు గంగాధర్, మామిడి మల్లయ్య, బొక్కల నరసయ్య, అయ్యోరి రాజన్న, పాదం శంకర్, బూసి రాములు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ, మున్నూరు కాపు కుల అభివృద్ధికి, యువత సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 2771కేసుల పరిష్కారం

మహబూబాబాద్ టౌన్, జూన్20, ప్రభాతవార్త:




మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఇంచార్జ్ జడ్జి ఎం.ఆర్ సునిత ఆదేశాల మేరకు శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. సీనియర్

సివిల్ జడ్జి శాలిని షాకెల్లి లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు సంబందించి 2017లో దాఖలైన సివిల్ వివాదాన్ని రాజీమార్గంలో న్యాయమూర్తి పరిష్కరించి లోక్ అదాలత్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు తమ విలువైన సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చని తెలిపారు. సివిల్ కేసులో లోక్ అదాలత్‌లో రాజీ పడినట్లైతే అందులో ఇదివరకే చెల్లించిన కోర్టు పీజు వాపసు ఇవ్వడం జరుగుతుందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ రాజీమార్గమే రాజా మార్గంగా కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. లోక్‌అదాలత్‌లో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి 94కేసులు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ 206కేసులు, రెండవ శ్రేణి మెజిస్ట్రేట్ రవికుమార్ 2078 కేసులను పరిష్కరించగా ఇతర సివిల్ కేసులు 10పరిష్కరించినట్లు పెర్కొన్నారు. తొర్రూరులో జరిగిన లోక్‌అదాలత్‌లో 383కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాదులు నగేష్‌కుమార్, శ్రీనివాస్, సునిత, న్యాయవాదులు కమల్‌కుమార్, శృతి, మౌనిక, సుభాష్, సైదులు, లోక్ అదాలత్ సభ్యులుగా వ్యవహరించారు.

## బీసీ వసతిగృహంలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ, జూన్20, ప్రభాతవార్త:



మరిపెడలోని బీసీ కళాశాల బాలుర వసతిగృహంలో ప్రవేశాల కోసం అర్హుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతిగృహ సంక్షేమ అధికారిని కల్పన తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ మరిపెడలో విద్యను అభ్యసిస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహంలో 80సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తిగల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9948322446, 6305208131 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## యోగా సాధన ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

-తహశీల్దారు నాగరాజు

బయ్యారం, జూన్20, ప్రభాతవార్త:



ప్రతి వ్యక్తి నిత్యజీవితంలో యోగా సాధనను అలవాటు చేసుకోవాలని అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల తహశీల్దారు నాగరాజు అన్నారు. యోగా ద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. శారీరక, మానసిక, రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి యోగా బాగా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలని తహశీల్దారు ఆకాంక్షించారు.

## రైతుల ప్రమేయం లేకుండా సర్వే చేయెద్దు

గార్ల, జూన్20, ప్రభాతవార్త:



మున్నేరు-పాలేరు లింక్ కెనాల ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులు రైతుల ప్రమేయం లేకుండా భూముల్లో సర్వే చేయవద్దని జలసాధన కమిటీ నాయకులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కందునూరి శ్రీనివాస్, రమేష్‌లు కోరారు. శనివారం సంబందిత వినతిపత్రాన్ని తహశీల్దారుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింక్ కెనాల నిర్మాణంలో సాగు భూములను సేకరించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సీతాపతి, సుధాకర్, పూర్ణచందర్‌రావు, వేణు, వెంకటేశ్వర్లు, జగన్నాథం, లక్ష్మయ్య, నారాయణ, జిలాని, మురళి, ప్రకాష్, పాషా, మురళి, శ్రీకాంత్, లక్ష్మికాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలు వస్తున్న విద్యార్థులకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈనెల 21 ఆదివారం న జరుగుచున్న నీట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారి ఇంటి నుండి పరీక్షకు హాజరవు కేంద్రం వరకు ఉచిత ప్రయాణ సౌకర్యమును కల్పించడం జరుగుతుందని జగిత్యాల డిపో మేనేజర్ ఎన్ రమేష్ తెలిపారు. పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ ; డీలక్స్. మరియు సూపర్ లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణము చేయవచ్చును. ఇట్టి అవకాశమును ఉపయోగించుకోవాలన్నారు..